S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 106 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 10 ఫిబ్రవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

## జీహెచ్ఎంసీ పదవీకాలం సమాప్తం

■ మేయర్ విజయలక్ష్మికి సన్మానం



2

దేశంలోనే అతిపెద్ద నగరపాలక సంస్థ జీహెచ్ఎంసీకి మేయర్‌గా పని చేయడం గర్వంగా ఉందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. తన పదవీ కాలంలో కమిషనర్, అధికారులు అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు , కార్పొరేటర్లు, అధికారుల సమష్టి కృషితో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించగలిగామని తెలిపారు. తనకు సహకరించిన కార్పొరేటర్లు, అధికారులకు మేయర్ ధన్యవాదాలు తెలిపారు.

## ఓటకు నోటు సాక్ష్యాలు దగ్ధం

■ ఫోరెన్సిక్ అగ్నిప్రమాదం ఓ కుట్ర
■ సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఆరోపణలు

3



## కాంగ్రెస్‌కు కాదు.. బీఆర్ఎస్‌కు ఓటేయండి



2

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్

మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్‌చెరు కాంగ్రెస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.



## రేవంత్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం

■ అందుకే ఓటుకునోటు ఫైలళ్లు దగ్ధం
■ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపణ

3

ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు.

## రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు, హత్యలు

మున్సిపల్ ఎన్నికల తర్వాత పన్నుపోటు

సీఎం రేవంత్‌పై ఎంపీ డీకే అరుణ ఆరోపణలు

3





## సైలెన్స్‌ప్లీజ్

### మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం సమాప్తం

■ 116 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో హోరెత్తిన ప్రచారం
■ రేపటి పోలింగ్‌కు సర్వం సిద్ధం

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. సోమవారం ప్రచార గడువు ముగియడంతో రాష్ట్రవ్యాప్తంగా మైకులు మూగబోయాయి. 116 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లకు ఈ నెల 11వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. మొత్తం 12,930 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 52.50 లక్షలమంది తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల కోసం 8,203 పోలింగ్ కేంద్రాలను అధికారులు సిద్ధం చేశారు. ఈ నెల 13న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

2



# పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం

■ 12 ఏళ్ల బీజేపీ పాలన, పదేళ్ల బీఆర్ఎస్ పాలన చూడండి
■ అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
■ మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
■ తెలంగాణ రూపాయి ఇస్తే.. 42 పైసలే వాపస్ వస్తున్నాయి
■ ఉత్తరాది బీహార్, యూపీలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
■ దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
■ దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
■ ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు
■ మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి

## రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి



**హైదరాబాద్, ఫిబ్రవరి 9:** మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృ ద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల కు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ము ఖం చూసి ఓటేయమని బీజేపీ అడగడాన్ని ఎద్దేవా చేశారు. బీజేపీ అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్ను లు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

మిగతా 2 లో

## ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగాలి

■ ప్రతి ఒక్కరూ ఓటేసేలా చూసుకోవాలి ■ పార్టీ నేతలకు రేవంత్ దిశానిర్దేశం

2



## ఆ రెండు పార్టీలకు ఓటేస్తే..

■ రాష్ట్రం మరో బంగ్లాదేశ్
■ రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

2



## సీఎం ఎవరైనా సరే ఎంఐఎం దగ్గరకి రావాల్సిందే..

■ మేమే లేకపోతే జూబ్లీహిల్స్ గెలిచేవారా?
■ ఎంఐఎం భయానికి ముస్లింలకు బీజేపీ టికెట్లు
■ కరీంనగర్‌లో అక్బరుద్దీన్ ఒవైసి సంచలన వ్యాఖ్యలు

3

## 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు అడ్డుపడే చట్టాలను సవరిద్దాం

● లక్ష్యాల పూర్తిలో ఎలాంటి రాజీలేదు
● సాంకేతికంగా ఎక్కడా వెనకబడి లేమన్న సీఎం
● ప్రతీ ఐదేళ్లకూ జీఎస్డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలి
● ప్రపంచం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వైపు మళ్లుతోంది

5



## హెల్త్‌హబ్‌గా ఆంధ్రప్రదేశ్

ప్రజల ఆరోగ్య రికార్డులు డిజిటలైజ్
'సంజీవని'తో మెరుగైన సేవలు
ప్రతీ పౌరుడికి డిజిటల్ హెల్త్ రికార్డ్స్ అందించడం ద్వారా మెరుగైన ఆరోగ్య సేవలు
సంజీవని ద్వారా ప్రజల ఆరోగ్య రికార్డులు డిజిటలైజ్




5



# ఖమ్మంలో 5కోట్ల గంజాయి దగ్ధం

**ఖమ్మం, ఫిబ్రవరి 9:** మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా ఖమ్మం జిల్లాలో ఎక్సైజ్ శాఖ అధికారులు కీలక అడుగు వేశారు. వివిధ కేసుల్లో పట్టుబడిన భారీ గంజాయి నిల్వలను అధికారులు సోమవారం బహిరంగంగా కాల్చివేశారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాలపేట గ్రామం సమీపంలో ఉన్న ఒక బయో వేస్టేజ్ కంపెనీ ఆవరణలో ఈ కాల్చివేత కార్యక్రమం జరిగింది. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు ఈ చర్య తీసుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో దీని విలువ సుమారు 5 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 47 కేసులకు సంబంధించి పట్టుబడిన గంజాయిని ఇక్కడకు తరలించారు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షణలో ఎక్సైజ్ సిబ్బంది అంతా కలిసి మంటల్లో వేసి గంజాయిని పూర్తిగా దగ్ధం చేశారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. జిల్లాలో గంజాయి సాగు చేసినా, అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది, స్థానిక రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు కాదు.. బీఆర్ఎస్‌కు ఓటేయండి

### పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్

**సంగారెడ్డి, ఫిబ్రవరి 9:** మున్సిపల్ ఎన్నికల వేళ పఠాన్‌చెరు కాంగ్రెస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్మిక సంఘం నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే.. కొంతకాలంగా కాంగ్రెస్‌కు దూరంగా ఉంటున్న మహిపాల్ రెడ్డి, పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి సహా కొందరు అనుచరులు ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తమ నియోజకవర్గానికి ఎలాంటి ప్రయోజనాలు రాలేదన్న కారణంతో.. మహిపాల్ రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల తర్వాత ఆయన అధికారికంగా బీఆర్ఎస్‌లో చేరతారని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. గతంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన మహిపాల్ రెడ్డి.. ప్రస్తుతం ఆ పార్టీపై విమర్శలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ఆ రెండు పార్టీలకు ఓటేస్తే.. తెలంగాణ మరో బంగ్లాదేశ్

### రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9:** సీఎం రేవంత్‌రెడ్డిపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సెటైర్లు గుప్పించారు. ఓవైసీకి రేవంత్‌రెడ్డి దాసోహం అంటున్నారని విమర్శలు చేశారు. సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. అసదుద్దీన్ , అక్బరుద్దీన్‌లకు రేవంత్‌రెడ్డి సరెండర్ అయ్యారని ఎద్దేవా చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీని చూసి బీజేపీకి ఓటేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసినా.. ఎంఐఎంకు ఓటు వేసినా తెలంగాణ మరో బంగ్లాదేశ్ అవుతుందన్నారు. దేశాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రధాని మోదీని చూసి బీజేపీకి ఓటేయాలని రాజాసింగ్ సూచించారు.

# పార్కింగ్ స్థలాన్ని కాపాడిన హైడ్రా

### 1600 గజాలు స్వాధీనం

**హైదరాబాద్,ఫిబ్రవరి9 :** హైదరాబాద్ శివార్లలోని నార్సింగి ప్రాంతంలో ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై హైడ్రా అధికారులు మరోసారి ఉక్కుపాదం మోపారు. ఒక ప్రజాప్రతినిధి అండతో కబ్జాకు గురైన అత్యంత విలువైన పార్క్ స్థలాన్ని అధికారులు విజయవంతంగా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ప్రజల సౌకర్యార్థం కేటాయించిన స్థలాలను అక్రమంగా ఆక్రమిస్తే ఊరుకునేది లేదని ఈ చర్య ద్వారా అధికారులు స్పష్టమైన హెచ్చరికలు పంపారు. నార్సింగిలోని అరుణోదయ హౌసింగ్ సొసైటీలో సుమారు 1,600 గజాల విస్తీర్ణం కలిగిన పార్క్ స్థలాన్ని ఒక ప్రజాప్రతినిధి అక్రమంగా తన ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ స్థలం విలువ బహిరంగ మార్కెట్‌లో కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ఆక్రమణదారులు ఆ స్థలం చుట్టూ భారీ ప్రహరీ గోడను నిర్మించి, దానిని తమ వ్యక్తిగత ఆస్తిగా మార్చుకునే ప్రయత్నం చేశారు. ఈ కబ్జాపై స్థానిక నివాసితులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా అధికారులు తక్షణమే స్పందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు, అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను జెసిబిలతో కూల్చివేసి ఆక్రమణలను తొలగించారు. అనంతరం ఆ 1,600 గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, దానిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు కూడా అధికారులు సిద్ధమవుతున్నారు. కోట్ల రూపాయల విలువైన పార్క్ స్థలం కబ్జాకు గురవుతున్నా, స్థానిక మున్సిపల్ అధికారులు నోరు మెదపకపోవడంపై అరుణోదయ హౌసింగ్ సొసైటీ సభ్యులు , స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారుల అండదండలు లేనిదే ఇంత పెద్ద మొత్తంలో స్థలం కబ్జాకు గురికాదని వారు ఆరోపించారు. ఏది ఏమైనప్పటికీ, హైడ్రా జోక్యంతో తమ పార్క్ స్థలం తిరిగి తమకు దక్కడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# పట్టణాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

మొదటి పేజీ తరువాయి



దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళు్తన్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళ్తున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు. తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇకపోతే తెలంగాణ కోరిన మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ వంటి పథకాలపై ఎలాంటి కదలిక లేదన్నారు. అయితే తెలంగాణ అభివృద్ధికి తాము రెండేళ్లలో అనేక పనులు చేపట్టామని అన్నారు.

# ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగాలి

- ప్రతి ఒక్కరూ ఓటేసేలా చూసుకోవాలి
- పార్టీ నేతలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం



**హైదరాబాద్, ఫిబ్రవరి 9:** మున్సిపల్ ఎన్నికల్లో నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలపై కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ స్థితిగతులపై సీఎం రేవంత్ ఆరా తీశారు. బలహీనంగా ఉన్న మున్సిపాలిటీల్లో పోలింగ్ వ్యూహంపై చర్చించారు. స్థానిక నేతల నేతృత్వంలో పోల్ మేనేజ్‌మెంట్ జరిగేలా చూడాలని మంత్రులకు సూచించారు. ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఇవాళ, రేపు ఓటర్లకు నేతలు అందుబాటులో ఉండాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ప్రతి ఓటరు బూత్ దగ్గరకు చేరుకునేలా చూడాలన్నారు. ఏమరుపాటు పనికిరాదన్నారు. ప్రతి ఒక్కరూ ఓటేసేల చూడాలన్నారు.

# సైలెన్స్ ప్లీజ్

### మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం సమాప్తం

### 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో హోరెత్తిన ప్రచారం

### 11న పోలింగ్‌కు సర్వం సిద్ధం



**హైదరాబాద్, ఫిబ్రవరి 9:** తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ప్రచార పర్వం ముగిసింది. చివరి రోజున అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ర్యాలీలు, సభలు నిర్వహించగా, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కూడా ప్రచారాన్ని ఉధృతం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరిగిన ఎన్నికల ప్రచారం ముగియడంతో ఇన్నాళ్లు మార్మోగిన వీధులు ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. ఈ ఎన్నికలను అన్ని ప్రధాన పార్టీలు సెమీ ఫైనల్స్‌గా భావిస్తూ తీవ్రంగా ప్రచారం నిర్వహించాయి. అగ్రనేతల పర్యటనలు, భారీ రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారంతో రాజకీయ వేడి పెరిగింది. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 52,43,023 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 25,62,639 మంది పురుషులు, 26,80,014 మంది మహిళలు, అలాగే 640 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈసారి ఎన్నికల్లో కీలక అంశంగా మారింది. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 8,195 పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల కోసం 16,031 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశారు. పర్యవేక్షణ కోసం 1,379 రిటర్నింగ్ ఆఫీసర్లు, 1,547 సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లు, 9,560 ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అలాగే 31,428 మంది సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం 137 స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపుకు 136 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 25,000 మంది పోలీసు సిబ్బందితో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలు మోహరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్‌కాస్టింగ్ సదుపాయం కల్పించి పారదర్శకతను నిర్ధారిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 12,993 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఫిబ్రవరి 11న పోలింగ్ అనంతరం ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. అనంతరం ఫిబ్రవరి 14న మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ చైర్మన్, డిప్యూటీ చైర్మన్ ఎన్నికలు, చివరగా ఫిబ్రవరి 16న ప్రమాణ స్వీకారం జరుగుతుంది.

# జీహెచ్ఎంసీ పదవీకాలం సమాప్తం

### మేయర్ విజయలక్ష్మికి సన్మానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 9:** నగర కార్పొరేటర్లు, అధికారుల సమష్టి కృషితో ఐదేళ్లలో నగరాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. తన పదవి కాలంలో కమిషనర్, అధికారులు అందించిన సహకారాన్ని మరువలేనని చెప్పారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ చివరి సమావేశం నిర్వహించారు. ఎజెండా అంశాల్లోని 9 ప్రతిపాదనలకు, 11 అదనపు అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. ఇటీవల అహ్మదాబాద్, రాజ్‌కోట్ పురపాలక సంఘాల్లో మేయర్ ఆధ్వర్యంలో పర్యటించిన కార్పొరేటర్ల బృందం.. అక్కడ గుర్తించిన ఉత్తమ విధానాలతో కూడిన సమగ్ర అధ్యయన నివేదికను కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు అందజేసింది. స్టాండింగ్ కమిటీ ఆమోదించిన పనులు పూర్తి చేస్తామని కర్ణన్ తెలిపారు. కార్పొరేటర్లు లేవనెత్తిన ప్రజా సమస్యలను చాలా వరకు పరిష్కరించామని వెల్లడించారు. ఈ సందర్భంగా మేయర్




పదవీకాలం పూర్తి కావడంతో విజయలక్ష్మిని ఆమె ఛాంబర్‌లో సన్మానించారు.

# రేవంత్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం

- అందుకే ఓటుకునోటు ఫైలళ్లు దగ్ధం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపణ



**మెదక్,ఫిబ్రవరి 9:** ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం మెదక్‌లో హరీశ్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. అందుకే ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఈ కేసులో జైలుకు వెళ్లకుండా ఉండేందుకే సాక్ష్యాలను మాయం చేశారంటూ తెలంగాణ సీఎంపై ఆయన మండిపడ్డారు. ఈ ఫోరెన్సిక్ ల్యాబొరేటరిలో జరిగిన ఈ ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగింది కాదన్నారు. ఇది సీఎం రేవంత్ డైరెక్షన్‌లో జరిగిందంటూ ఆయన బల్లగుద్ది చెప్పారు. ఈ ప్రమాదం వెనుక సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ అంటూ రేవంత్‌ని వ్యాఖ్యానించారు. జైలుకు పోయే సమయం ఆసన్నమైందని.. అందుకే సాక్ష్యాలు మాయం చేసేందుకు హైద్రాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారంటూ రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. పోలీసుల సహకారంతోనే సీఎం ఈ కుట్రపన్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ డైరెక్షన్‌లోనే పోలీసులు చేసిన దహనఖాండ ఇది అని అభివర్ణించారు. రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది గుండు సున్నా అని రేవంత్ పాలనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఓటుకు నోటు సాక్ష్యాలు దగ్ధం

- ఫోరెన్సిక్ అగ్నిప్రమాదం ఓ కుట్ర
- ప్రచారంలో సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఆరోపణలు



**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 9:** నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదం లో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. అనుచిత వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్ర?ంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి సింగరేణిని ఆగం చేసేందుకు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ.4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకాలు తీసుకుంటున్న వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి మోసపోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదని ÷ర్ అయ్యారు. జయశంకర్ భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ వచ్చారు. ఆయన పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేటీఆర్ కార్నర్ మీటింగ్ సందర్భంగా సామాజిక కార్యకర్త, దివంగత రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగించారు. కేటీఆర్ కార్నర్ మీటింగ్ నేపథ్యంలో రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగింపుపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ తండ్రి ఫ్లెక్సీని కావాలనే బీఆర్ఎస్ నేతలు తొలగించారంటూ రాజలింగమూర్తి కుమార్తె ఆరోపించారు.

# ఏ సీఎం అయినా ఎంఐఎం దగ్గరకి రావాల్సిందే..

- మేమే లేకపోతే జూబ్లీహిల్స్ గెలిచేవారా?
- ఓవైసీ బ్రదర్స్‌ను తిట్టడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్ పని
- ఎంఐఎం భయానికి ముస్లింలకు బీజేపీ టికెట్లు
- జేపీ సెక్యులర్ పార్టీగా మారేందుకు ప్రయత్నాలు
- ఎంఐఎం లేకపోతే బీజేపీకి మనుగడనే లేదు
- కరీంనగర్‌ను అభివృద్ధి అడ్డాగా మారుస్తాం
- కరీంనగర్‌లో అక్బరుద్దీన్ ఒవైసి సంచలన వ్యాఖ్యలు



**కరీంనగర్, ఫిబ్రవరి 9:** రాష్ట్రంలో అధికారంలో ఏ పార్టీ సీఎం అయినా, ఎంఐఎం దగ్గరికి రావాల్సిందే అని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎంఐఎం అందరి పార్టీ అని పేర్కొన్నారు. రెడ్డిలు, రావులు చేసినంత డబ్బు ఖర్చు ఎంఐఎం చేయలేదేమో.. కానీ, ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అండగా ఉంటుందని చెప్పారు. ప్రజలకు అండగా ఉండే పార్టీ ఎంఐఎం పార్టీని కార్పొరేషన్ ఎన్నికల్లో అండగా ఉండాలని, 15కు 15 సీట్లు గెలిపించిన కరీంనగర్‌సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా సోమవారం కరీంనగర్ లోని వెలమ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. నగరంలో 15 డివిజన్లలో పోటీ చేస్తున్న ఎంఐఎం అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రులుగా ఎవరు వచ్చినా ఓవైసీ సోదరుల వద్దకు ఎందుకు వస్తారో ఒక్కసారి ఆలోచించాలని ప్రజలను కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తీరును విమర్శిస్తూ, ముఖ్యంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఫలితాలను ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్‌తో తాము కలవకపోయి ఉంటే అక్కడ గెలుపు సాధ్యమయ్యేది కాదని అభిప్రాయపడ్డారు. అధికారంలో ఎవరు ఉన్నా, వారు ఏ పార్టీ వారైనా సరే తమ వద్దకు రావాల్సిందేనని, అది కేవలం ప్రజల బలమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏ కులం లేదా ఏ వర్గం వారు తమ సొంతం కాదని, కేవలం తమ సిద్ధాంతాన్ని నమ్మే వారే తమ బలమని పేర్కొన్నారు. ఇమామ్, మౌజన్ గౌరవ వేతనాలతో పాటు అర్చకులకు గౌరవ వేతనాల గురించి ఎంఐఎం గొంతెత్తిన విషయాన్ని గుర్తు చేశారు. ఎంఐఎం అందరి పార్టీ అని చెప్పడానికి ఇంత కంటే ఏ ఉదాహరణ ఉండదని పేర్కొన్నారు. అసెంబ్లీలో తమ ఉనికి ఉంటేనే పనులు జరుగుతాయని, రాజకీయాలు చేయడం తమకు వెన్నతో పెట్టిన విద్య అని ఆయన తన ప్రసంగంలో ఉద్ఘాటించారు. బీజేపీకి మతరాజకీయాలు తప్ప, వేరేది చేతగాదు అని అన్నారు. నెహ్రూ నుంచి మోదీ వరకు ముస్లింలు, దళితులను మోసం చేశారన్నారు. ప్రజలను మోసం చేయడంలో మోదీ బడే భాయ్.. రేవంత్‌ఛోటే భాయి అని ఎద్దేవా చేశారు. కరీంనగర్ ఎవరి అడ్డానో కాదని, దానిని అభివృద్ధికి అడ్డాగా మారుస్తామని పేర్కొన్నారు. 420 హామీలతో కాంగ్రెస్ మోసం చేసిందని, ఏ ఒక్క హామీనైనా అమలు చేసిందా? అని ప్రశ్నించారు. మైనార్టీ సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.3500 కోట్లు ప్రకటించి, కేవలం అందులో 38శాతం మాత్రమే కేటాయించడం వారికి మైనార్టీలపై ఉన్న ప్రేమ ఎంతటిదో చాటి చెబుతున్నదని చెప్పారు. బీజేపీ నేతలు నిత్యం ఓవైసి బ్రదర్స్‌పేరును వాడుకుంటూ, రాజకీయం చేస్తున్నదన్నారు. ఎంఐఎం పార్టీ లేకపోతే, బీజేపీకి మనుగడనే లేదని పేర్కొన్నారు. ఎంఐఎం దయాదాక్షిణ్యాలతో గెలిచిన గంగుల కమలాకర్.. నేడు అదే ఎంఐఎంపై విమర్శలు చేయడం ఆయన విజ్ఞతకు నిదర్శమన్నారు. కరీంనగర్‌కార్పొరేషన్‌తో పాటు రాబోయే 2028 అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై ఎంఐఎం జెండా ఎగురుతుందని జోస్యం చెప్పారు. ఎన్నికల ఫలితాల తర్వాత కరీంనగర్ కు వస్తానని, అప్పుడు విజయోత్సవ ర్యాలీలు ఘనంగా నిర్వహిద్దామని ఆకాంక్షించారు.

## ముస్లింలకు బీజేపీ టికెట్లా?

ఎంఐఎం పార్టీకి బీజేపీ భయపడుతున్నదని అక్బరుద్దీన్ విమర్శించారు. ఎంఐఎం భయానికి బీజేపీ గతంలో లేనటువంటి సంస్కృతి తెరలేపిందని, ఏకంగా ముస్లిం అభ్యర్థులకు టికెట్లు కేటాయించిందని విమర్శించారు. మతతత్వ ముద్రను తొలగించుకునే ప్రయత్నం చేస్తున్నదని చెప్పారు. కరీంనగర్‌బీజేపీ అడ్డా అయి ఉంటే, ముస్లింలకు ఎందుకు టికెట్లు కేటాయించారని ప్రశ్నించారు. కరీంనగర్ ఎవరి అడ్డా కాదని, పని చేసేటోళ్లకే ప్రజలు పట్టం కడతారని హితబోధ చేశారు. ఇక గంగుల కమలాకర్ విషయానికి వస్తే, ఆయనో కబ్జాదారుడని విమర్శించారు. సుమారు 55 ఎకరాల వక్ఫ్‌బోర్డు భూమిని కబ్జా పెట్టారని, ఆ భూమిని తిరిగి సాధించి, ముస్లింలకు బహుమతిగా ఇస్తానని స్పష్టం చేశారు. దానిని ముస్లింల సంక్షేమానికి ఉపయోగిస్తామన్నారు. నమ్మిన సిద్ధాంతాన్ని పాటించడమే ముస్లింల జీవన విధామన్నారు. అందరి కష్టసుఖాల్లో పాలు పంచుకునే పార్టీ ఎంఐఎం అన్నారు. కరీంనగర్ లో మైనార్టీ యువత కోసం ఏ ఒక్క మైనార్టీ స్టడీ సర్కిల్ లేదని, ఎంఐఎంను గెలిపిస్తే, మైనార్టీ స్టడీ సర్కిల్‌ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం ఉమ్మడి జిల్లా పరిశీలకుడు యాసర్ అరఫాత్, కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నగర కమిటీ నాయకులు బర్కత్ అలీ, సయ్యద్ మొయిజుద్దీన్ ఖాదిరి యూసుఫ్, ఆతిన ఆతిఫ్, ఇబ్రహీం, ఖమారుద్దీన్, అజర్ దబీర్, ఆరిఫ్ అహ్మద్, బాబుజానీ, ఫసియుద్దీన్ ఖాలీద్, సురేష్, సుధాకర్, రాజు, ఆసిమ్, అంజద్ ఖాన్, మజారొద్దీన్, అక్బర్, మొహసీన్ మొహియుద్దీన్, వాజిద్ ఖాన్, అనెమల్ల సురేష్, కొమ్ముల రామేశ్వరి, మాజీ కోఆప్షన్ సభ్యురాలు రాఫియా సుల్తానా, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫలితాలకు ముందే ఓటమిని ఒప్పేసుకున్న సీఎం

## సీఎం రేవంత్, ఒవైసీల స్క్రిప్ట్ ఒక్కటే..

## కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ముందా?

## కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9 :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కంటే ముందే కాంగ్రెస్ తన ఓటమిని అంగీకరించిందని, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసహనంతో బీజేపీపై అడ్డగోలు విమర్శలు చేస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. సోమవారం సాయంత్రం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, సీఎం వ్యాఖ్యలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటమి ఖాయమని ఇంటెలిజెన్స్ నివేదికలు అందడంతోనే ముఖ్యమంత్రి గందరగోళానికి గురవుతున్నారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. "గత రెండేళ్లలో మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ ప్రభుత్వం నయాపైసా ఇవ్వలేదు. ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసినందుకు జనం బుద్ధి చెప్పాలని డిసైడ్ అయ్యారు. ఆ ఫ్రస్టేషన్‌లోనే సీఎం మాట్లాడుతున్నారు" అని ఎద్దేవా చేశారు. ఎంఐఎం, కాంగ్రెస్ మధ్య అపవిత్ర పొత్తు కుదిరిందని బండి సంజయ్ ఆరోపించారు. "ఒవైసీ, రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న భాష, స్క్రిప్ట్ ఒక్కటే. బహుశా ఇది దారుస్సలాంలో లేదా గాంధీభవన్‌లో తయారవుతున్నట్లుంది. కాంగ్రెస్ అభ్యర్థులకు కాకుండా ఎంఐఎం అభ్యర్థులకు డబ్బులు పంపిస్తున్న మాట వాస్తవం కాదా? రూ.100 కోట్ల డీల్ కుదిరిందా లేదా అన్నదానిపై సీఎం సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అనే నాగుపామును ప్రజలే ఖతం చేశారని, జెర్రిపోతు లాంటి కాంగ్రెస్ పని కూడా ముగిసిందని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్, బీఆర్ఎస్ నేతల అవినీతిపై సీఎం చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. "ప్రభాకర్ రావు విదేశాలకు పారిపోతుంటే రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు? తన చేతగానితనాన్ని ఇతరులపై నెట్టడం సీఎక్కు అలవాటైపోయింది. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము, పౌరుషం నాకు లేవు అని కేంద్రానికి ఒక లేఖ రాయండి.. అప్పుడు మేం ఏం చేస్తామో మీకే తెలుస్తుంది" అని బండి సంజయ్ సవాల్ విసిరారు. బీజేపీకి దేశం, ధర్మమే ముఖ్యమని.. మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే కరీంనగర్ సహా అన్ని పట్టణాలను కేంద్ర నిధులతో అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు, హత్యలు

## మున్సిపల్ ఎన్నికల తర్వాత పన్నుపోటు

## సీఎం రేవంత్‌పై ఎంపీ డీకే అరుణ ఆరోపణలు



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9:** రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు. మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ఎ÷-లాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అవినీతి రహిత, పారదర్శకమైన పాలన అందించడమే బీజేపీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ మేనిఫెస్టోను ప్రజలకు అనుకూలంగా తయారుచేసి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని డీకే అరుణ పేర్కొన్నారు.

# 11న మున్సిపల్ పరిధిలో సెలవు


**హైదరాబాద్, ఫిబ్రవరి 9:** ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఎన్నికలు జరిగే కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు ఈ నెల 11న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ ఎన్నికల సంఘం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం వినియోగిస్తున్న విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ 10, 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటించారు. ఓట్ల లెక్కింపులో భాగంగా ఈ నెల 11 నుండి 13 వరకు సెలవులు ప్రకటిస్తూ జారీ చేశారు.



సంపాదకీయం

# తిరుమలలో సొంత డెయిరీపై ఆలోచించాలి!

తిరుమల పవిత్రతను కాపాడేందుకు తీసుకునే చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెడితే బాగుంటుంది. ఎందుకంటే దాదపు ఏడాదిన్నరగా తిరుమల లడ్డూ కల్తీ చుట్టూనే రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ విషయంలో సిట్ దర్యాప్తు సాగుతోంది. ప్రత్యేక విచారణలు చేపట్టారు. మరో ఏకసభ్య కమిటీ వేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇక తిరుమల పవిత్రత దెబ్బతినకుండా, రాజకీయాలకు తావు లేకుండా కఠిన చర్యలకు అసవరమైన నిర్ణయాలు తీసుకోవడంలో దృష్టి పెడితే మంచిది. తిరుమలలో తీసుకునే నిర్ణయాలను ఇప్పుడు ఎవ్వరూ ప్రశ్నించరు. భక్తులకు వసతి పెంచడం, సౌకర్యాలు పెంచడం, శీఘ్రగతిన దర్శనాలు కల్పించడంలో ప్రధాన నిర్ణయాలు జరగాలి. తిరుమలలో సామాన్యులకు సత్వర దర్శనం అన్నది కలగా మారింది. విఐపిల తాకిడి పెరుగుతోంది. స్వామిని దర్శించుకున్న వారే ఇంకా దర్శించుకుంటున్నారు. అలాగే తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం జరగాల్సి ఉంది. లడ్డూలను తాటాకు బుట్టల్లో సరఫరా చేస్తామని గతంలో ప్రకటించినా అమల్లోకి రాలేదు. మంచినీటి సమస్యలు రాకుండా చూడాలి. తిరుమలలో సొంత డెయిరీ ఏర్పాటుపై ఆలోచన చేయడం లేదు. ఇకపోతే తెలంగాణ నేతల సిఫార్సులపై విక్ష ఇంకా కొనసాగుతోంది. ఈ విక్ష తొలగిపోవాలి. తెలంగాణ నేతలను చిన్నచూపు చూడడం ద్వారా ప్రభుత్వం ఈ ప్రాంతా ప్రజలను అవమానపరుస్తోంది. తిరుమల కొండల్లో పచ్చదనం పెంచాల్సి ఉంది. అడువుల్లో సామాజిక వనాలు పెరగాలి. ఇవన్నీ వదిలేసి ఇంకా కల్తీ నెయ్యి వ్యవహారంతో టిడిపి కూటమి ఒకవైపు, వైకాపా నేతలు మరో వైపు అన్నట్లుగా విమర్శలు, ప్రతివిమర్శలు చేయడం సరికాదు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో సాగుతున్న రాజకీయ ఘటనలు దిగజారుతున్న రాజకీయ విలువలకు పరాకాష్టగా మారాయి. తిరుపతి లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు జోక్యంతో సిబిఐ ఏర్పాటు చేసిన సిట్ నివేదిక బహిరంగ పరచకుండానే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తమ స్వంత వ్యాఖ్యానాలతో రాజకీయంగా లబ్ది పొందే చర్యలకు దిగారు. లడ్డూ ప్రసాదంలో కొవ్వు అంటూ అధికార కూటమి చేసిన ప్రచారానికి ప్రాయశ్చితంగా యజ్ఞాలు, యాగాలు, పూజలకు వైసిపి నాయకులు తెరతీసారు. దీనికి పోటీగా లడ్డు కల్తీ చేసిన వైసిపి నేతలంటూ అనేక జిల్లాల్లో పేరు, ఊరు లేని బ్యానర్లు వెలిశాయి. పరస్పర విమర్శలతో మొదలై, హద్దులు దాటిన వ్యక్తిగత విమర్శలకు చేరి, దాడులకు, గృహ దహనాల వరకు ఆ వివాదం విస్తరించింది. తిరుపతి లడ్డు కోట్ల మంది ప్రజల విశ్వాసంతో ముడిపడిన సున్నితమైన అంశం. తమ విశ్వాసానికి తగ్గట్టుగా ప్రసాదం పవిత్రంగా వుండాలని కోరుకుంటారు. అలాంటి లడ్డూలో ఆవు కొవ్వు, ఇతర జంతువుల కొవ్వుల లాంటివి కలిశాయని ముఖ్యమంత్రి చెప్పడంతో తక్షణం నిజానిజాలు తేల్చి దోషులకు శిక్ష వేసివుంటే ఇంత రచ్చ జరిగి ఉండేది కాదు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందూ మతానికి అపచారం జరిగిందంటూ కనకదుర్గమ్మ గుడి మెట్లు కడిగారు. ఇలా కాకుండా నిజాలు నిగ్గుతేల్చి దోషులను కోర్టు ముందు నిలబెట్టి ఉంటే బాగుండేది. అన్నింటికి మించి తిరుమల శ్రీవారు కోట్లకు పడగలెత్తారు. ఆయనకు వందలాది గోవులు కూడా ఉన్నాయి. నిజానికి చిత్తశుద్ది ఉంటే గోశాలలను విస్తరించి, సొంత డెయిరీ ఏర్పాటు చేసివుంటే పేచీ వచ్చేది కాదు. గోశాలలను పెంచి, డెయిరీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్యా కొంత తీరుతుంది. నెయ్యి కల్తీ సమస్య ఉత్పన్నం కాదు. కల్తీ తీవ్రమైన ఆరోపణ కాబట్టి సంబంధిత అధికార సంస్థల ద్వారా నేరాన్ని నిరూపించి నిందితులకు శిక్షపడేలా చేయడం ప్రభుత్వ బాధ్యత. అందుకోసం నియమించిన సిట్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలి. నివేదికలో ఏముందో ప్రకటించకుండానే మరో కమిటీ వేయడంలో అర్థం లేదు. నిజానికి కల్తీ నెయ్యి వ్యవహారం తిరుమల ప్రతిష్టను దెబ్బ తీసేందుకు జరిగిన కుట్ర అనడంలో సందేహం లేదు. హిందూ మతంపై దాడి అని అనడంలోనూ సందేహం లేదు. గతంలో జరిగిన రామతీర్థం, అంతర్వేది, దుర్గ గుడి విగ్రహాల విధ్వంసం, రథాలు కాలిపోవడం లాంటి విషయాలను ప్రస్తావించి ఇదంతా హిందూ మతాన్ని దెబ్బతీసి నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న కుట్ర అని పవన్ కళ్యాణ్ ఇప్పటికే ఆరోపించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల చర్యలు అంతిమంగా తమ రాజకీయ పబ్బం గడుపుకునేలా తయారయ్యాయి. ఈ సమస్యలనే ఇక ఇంతటితో ముగించాలి. తిరుమల శ్రీవారికి అవసరమైన ఆవునెయ్యిని పొందేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. తిరుమలలో డెయిరీ ఏర్పాటు చేస్తే మరీమంచిది. శాశ్వతంగా సమస్యకు పరిష్కారం దక్కగలదు. వేలకోట్లు వృధా చేసే బదులు శ్రీవారికి అవసరమైన నెయ్యి, పాలు, వెన్న, మీగడలను పొందేందుకు ఇదే సరైన సమయం. డబ్బులకు కొదవ లేదు. గోవులకు కొదవ లేదు. చంద్రబాబు హెరిటేజ్ నడిపిన అనుభవంతో తిరులమ శ్రీవారి కోసం ఓ మంచి డెయిరీ ఏర్పాటు చేస్తే మంచిది. సుగంధ ద్రవ్యాలను కూడా కొండపై పండించే అవకాశలను పరిశీలించాలి. పూదోటలను విస్తరించాలి. ఆ దిశగా కూటమి నేతలు ఆలోచనలు చేయాలి. సమర్థులైన అధికారులు, బోర్డు ఛైర్మన్, సభ్యులు, ఉన్నప్పుడే ఇది సాధ్యం అవుతుంది. రాజకీయ తాబేదార్లకు బోర్డును అప్పగించినంతకాలం ఇది ఇది సాధ్యం కాదు. ఇకపోతే తిరుమల కల్తీ వ్యవహారాన్ని కోర్టుల తుది తీర్పుకు వదిలేయాలి. అప్పటి వరకు రాజకీయ విమర్శలకు దిగకపోవడం మంచిది.



# స్పీకర్ తీరుపై విపక్షాల ఆగ్రహం

- అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టే యోచన
- ఖర్గేతో వివిధ పక్షాల నేతల భేటీలో చర్చ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు సజావుగా సాగకపోవడంతో ఇటు అధికార పక్ష సభ్యులు, అటు విపక్ష సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గందరగోళ పరిస్థితుల మధ్య ఉభయసభల కార్యకలాపాలకు తరచు అంతరాయం కలుగుతోంది. సభలో తమను మాట్లాడేందుకు అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే యోచనలో విపక్షాలు ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చినట్టు చెబుతున్నారు. విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆప్రకారం బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బడ్జెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13తో ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2 వరకూ జరుగుతాయి. కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టీఎంసీ, డీఎంకే, వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ) తదితరల పార్టీల ఎంపీలు ఈ సమావేశంలో పాల్గొన్నట్టు సమాచారం. మరోవైపు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై దాడికి సిద్ధమయ్యామంటూ తమపై అసత్య ఆరోపణలు చేయడాన్ని కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఖండించారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా తాము నిరసన తెలిపామని, హింసకు దిగాలని తాము అనుకోలేదని, విపక్షాలను ఎదుర్కొనే ధైర్యం ప్రధానికి లేకపోవడం వల్లే భయపడి సభకు రాలేదని మహిళా ఎంపీలు ఆ లేఖలో పేర్కొన్నారు. లోక్‌సభ స్పీకర్ నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. ఎంపిక చేసి మరీ 8 మంది విపక్ష ఎంపీలపై సస్పెన్షన్ వేటు వేశారని, మాజీ ప్రధానులపై బీజేపీ ఎంపీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ జోతిమణి, పలువురు మహిళా ఎంపీలు ఈ లేఖపై సంతకాలు చేశారు.




# సర్ ప్రక్రియను అడ్డుకోవద్దు

## బెంగాల్ సర్ ప్రక్రియపై సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 9:** బెంగాల్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సోమవారంనాడు కీలక వ్యాఖ్యలు చేసింది. 'సర్' పక్రియకు అడ్డంకులు కల్పించే ఎలాంటి ప్రయత్నాలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. ఏదైనా బెటర్‌మెంట్ చేయాల్సిన అవసరం వచ్చినట్లయితే తామే కల్పించుకుంటామని తెలిపింది. పశ్చిమబెంగాల్‌లో 'సర్' పక్రియను ఫిబ్రవరి 14 నుంచి 21వ తేదీ వరకూ మరో వారం పొడిగిస్తున్నట్టు పేర్కొంది. ఏవైనా ఆదేశాలు, స్పష్టత అవసరమైతే మేమే జారీ చేస్తాం. అంతేకానీ సర్ పక్రియను అడ్డుకోవడాన్ని మాత్రం అనుమతించం. అన్ని రాష్ట్రాలు దీన్ని అర్థం చేసుకోవాలి' అని సీజేఐ సూర్యకాంత్ స్పష్టం చేశారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాలు చేస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు తాజా వ్యాఖ్యలు చేసింది. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఎస్ఐఆర్ పక్రియలో 8,500 మంది ఆఫీసర్లు పాల్గొంటున్నట్టు విచారణ సందర్భంగా సీజేఐ పేర్కొన్నారు. ఈ పని ముందే చేసి ఉంటే తాము ఆమోదించి ఉండేవాళ్లమన్నారు. మైక్రో-అబ్జర్వర్ల స్థానంలో ఉపయోగించుకుంటున్న 8,000 మంది గ్రూప్-బి అధికారుల పేర్లు పంపడంలో ఎందుకు జాప్యం జరిగిందని బెంగాల్ ప్రభుత్వాన్ని సీజేఐ ప్రశ్నించారు. ఫిబ్రవరి 4న తాము ఆదేశాలిస్తే ఫిబ్రవరి 7వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకూ ఎందుకు పంపించలేదని మమతాబెనర్జీని ప్రస్తావిస్తూ ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి తన వాదన వినిపిస్తూ, ఎన్నికల కమిషన్ ఎప్పుడూ బి-గ్రూప్ ఆఫీసర్లను అడగలేదని, అలాంటి రిక్వెస్ట్ కూడా ఎప్పుడూ చేయలేదని చెప్పారు. ఓటర్ల స్థానికతను నిరూపించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం ఇవ్వడం లేదని బెంగాల్ ప్రభుత్వ న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. దీంతో డాక్యుమెంట్ల వెరిఫికేషన్, ఎన్నికల తుది జాబితా గడువును మరో వారం రోజుల పాటు ఫిబ్రవరి 21 వరకూ పొడిగిస్తున్నట్టు ధర్మాసనం పేర్కొంది.




# డిజిటల్ అరెస్టు మోసాలపై సుప్రీం వ్యాఖ్యలు

- సైబర్ నేరగాళ్లు రూ.54వేల కోట్లు కొల్లగొట్టారని ఆందోళన
- ఆర్‌బిఐ, బ్యాంకులు, టెలి కమ్యూనికేషన్‌లు ఉమ్మడి కార్యాచరణ చేయాలి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 :** దేశంలో డిజిటల్ అరెస్టు మోసాలు పెరిగిపోవడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుల్లో సైబర్ నేరగాళ్లు రూ.54వేల కోట్లు కొల్లగొట్టారని, ఇది భారీ దోపిడీ అంటూ ఆందోళన వ్యక్తంచేసింది. దోచుకున్న సొమ్ము చిన్నరాష్ట్రాల బ్జడెట్ కంటే ఎక్కువగా ఉందని పేర్కొంది. ఈ మోసాలపై అత్యున్నత న్యాయస్థానంలో తాజాగా విచారణ జరిగింది. వాటికి చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ, బ్యాంకులు, టెలికమ్యూనికేషన్ విభాగం సంప్రదింపులతో నిర్ణీత ప్రమాణాల కార్యాచరణను రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. అందుకు నాలుగువారాల గడువు ఇచ్చింది. ఈ నేరాలకు కొందరు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం, కుట్ర కూడా కారణం కావొచ్చని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఆర్‌బీఐ, బ్యాంకుల నుంచి సకాలంలో చర్యలు ఉండాలని ఆదేశించింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో పరిహారం విషయమై ఆర్‌బీఐ, టెలికమ్యూనికేషన్ విభాగం, ఇతర విభాగాలు సంయుక్తంగా సమావేశంకావాలని సూచించింది. తదుపరి విచారణను నాలుగువారాలకు వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. డిజిటల్ ఆర్థిక మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, బ్యాంకింగ్ వినియోగదార్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)ఉపశమనాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒక మోసపూరిత లావాదేవీకి రూ.25,000 వరకు పరిహారాన్ని అందివ్వనుంది. మోసగాళ్లకు వన్ టైం పాస్‌వర్డ్ ఇవ్వడం ద్వారా, డబ్బులు పోగొట్టుకున్న వారికీ ఈ పరిహారం అందుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. అయితే ఆ లావాదేవీలు దురుద్దేశంతో కూడుకున్నవి కాకుండా ఉండాలన్నారు.




# ఐటీ కంపెనీల్లో ఏఐ నిపుణుల నియామకాలు

## వీసా ఖర్చులకు వెనకాడని ప్రముఖ సంస్థలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 :** భవిష్యత్తు ఏఐదే అని అమెరికా టెక్ కంపెనీలు బలంగా నమ్ముతున్నాయి. భారీగా పెట్టుబడులు కుమ్మరిస్తున్నాయి. అంతేకాకుండా, ఈ రంగానికి చెందిన విదేశీ నిపుణులను హెచ్-1బీ వీసాల ద్వారా పెద్ద ఎత్తున నియమించుకుంటున్నాయి. వీసా ఫీజులు పెరిగినప్పటికీ అమెరికా టెక్ సంస్థలు అక్కడి కార్మిక శాఖకు వీసా పిటిషన్లు దరఖాస్తు చేసుకుంటున్నాయి. నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ (ఎన్ఎఫ్ఏపీ) సంస్థ జరిపిన అధ్యయనంలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. అమెజాన్, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్ యాపిల్ 2025 ఆర్థిక సంవత్సరంలో విదేశీయుల నియామకాల కోసం సమర్పించిన లేబర్ కండీషన్ అప్లికేషన్లలో(ఎల్‌సీఏ) మెజారిటీ ఏఐ సంబంధిత ఉద్యోగాలవే. ఫారినర్ల తరఫున హెచ్-1బీ పిటిషన్‌ల దాఖలకు మునుపు కంపెనీలు ఎల్‌సీఏను దాఖలు చేస్తాయన్న విషయం తెలిసిందే. అమెజాన్ సమర్పించిన 60 శాతం ఎల్‌సీఏ దరఖాస్తులు ఏఐ సంబంధిత ఉద్యోగాల కోసమేనని ఎన్ఎఫ్ఏపీ అధ్యయనంలో తేలింది. మెటా ఎల్‌సీఏ దరఖాస్తుల్లో 58 శాతం, గూగుల్ ఎల్‌సీఏ దరఖాస్తుల్లో 71 శాతం ఏఐ సంబంధిత ఉద్యోగాలవేనని తెలిసింది. ఏఐ రంగంలో నిలదొక్కుకునేందుకూ అమెరికా సంస్థలు విదేశీ నిపుణులపై ఆధారపడుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఫోర్బ్స్ కథనం ప్రకారం, అమెరికన్ టెక్ కంపెనీలు ఇప్పటికే ఏఐపై భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. ఇదే క్రమంలో ప్రతిభావంతులైన విదేశీ ఉద్యోగుల వీసా ఖర్చుల విషయంలో కూడా వెనకాడట్లేదు. ఖర్చులు తగ్గించుకునేందుకే కంపెనీలు హెచ్-1బీ వీసాదారులకు ఉద్యోగాలు ఇస్తాయన్న విమర్శ ఇకపై చెల్లుబాటు కాదని కూడా విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. 1990-2010 మధ్య కాలంలో అమెరికా ఉత్పాదకతలో 30 శాతం -50 శాతం స్టెమ్ రంగాలకు చెందిన విదేశీ నిపుణులు కారణమని కొందరు ఆర్థికవేత్తలు అంచనావేశారు. ఏఐ రంగంలో అమెరికా అగ్రగామిగా ఉండాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు చెప్పారు. అయితే, వలసలపై ఆయన అమలు చేస్తున్న కఠిన ఆంక్షల కారణంగా అమెరికా వెనకబడే అవకాశం ఉందన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి.



# 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు అడ్డుపడే చట్టాలను సవరిద్దాం

**అమరావతి :** సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు భేటీ అయ్యారు. ఈ సమీక్షలో జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా పాల్గొన్నారు. జీఎస్‌డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, కేంద్ర ప్రాయోజిత పథకాల యా క్షన్ ప్లాన్‌పై సీఎం సమీక్షించారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. రియల్ టైమ్ గవర్నె న్స్‌లో భాగంగా సాంకేతికత వినియోగంపై, అవేర్, డేటా లేక్, పాలనలో ఏఐ టూల్స్ వినియోగంపై సీఎం దిశానిర్దేశం చేశారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానం అమలు విధానం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా రాష్ట్రంలో శాంతిభద్రతలపై సమీక్షించారు. 2026-27లో శాఖల కార్యాచరణ, లక్ష్యాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లు: రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు సీఎం తెలిపారు. ప్రపంచం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వైపు మళ్లుతోందని, అమరావతి కేంద్రంగా రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లు ఇక్కడి నుంచే తయారు చేస్తామని, ప్రపంచానికి అందిస్తామని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐ, క్వాంటం కంప్యూటర్లు, డేటా సెంటర్లతో పెనుమార్పులు వస్తాయన్నారు. ప్రతినెలా 8న కేపీఐల ఆధారంగా జీఎస్‌డీపీ రూపొందించాలని అధికారులుకు సూచించారు. 2019-24 మధ్య ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతీశారన్న చంద్రబాబు, జీతాలు కూడా మొదటి తేదీకి ఇవ్వలేని పరిస్థితి ఉండేదని దుయ్యబట్టారు. ఇప్పుడు జీతాల చెల్లింపులను గాడిలో పెట్టడంతో పాటు సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేయాల్సి ఉందని తేల్చిచెప్పారు. అల్లూరి జిల్లాలో లంబసింగి కుంకుమ పువ్వు ఉత్పత్తి అయితే అది దేశవ్యాప్త న్యూస్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏలూరు దగ్గర కోకో సిటీ కూడా ఏర్పాటు అవుతుందని తెలిపారు. కాఫీ సాగు పెంచటంతో పాటు అరకు కాఫీ బ్రాండ్‌ను కూడా బాగా ప్రమోట్ చేయాలని కోరారు. బ్యాంకర్లు



చారిటీ కోసం రుణాలు ఇవ్వరు: ప్రతీ ఐదేళ్లకూ జీఎస్డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. తలసరి ఆదాయం ప్రజల జీవన ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తుందని వెల్లడించారు. కీ-పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల విషయంలో జాగ్రత్తగా అంచనాలు వేయాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి నుంచి తీసుకునే సమాచారం ఒకటికి రెండు మార్లు పరిశీలన చేసుకోవాలన్నారు. గత పాలకులు చేసిన అప్పుల కారణంగా 14 శాతం వడ్డీ చెల్లిస్తున్నామని ధ్వజమెత్తారు. ఏపీ క్రెడిట్ రేటింగ్ పెంచుకుని వడ్డీ తగ్గించుకునేలా రుణాల రీషెడ్యూలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. బ్యాంకర్లు ఎవరూ చారిటీ కోసం రుణాలు ఇవ్వరని వ్యాఖ్యనించారు.

నిర్దేశించుకున్న లక్ష్యాలు పూర్తి చేసే విషయంలో ఎలాంటి రాజీలేదు. సాంకేతికంగా ముందంజలో ఉన్నామే కానీ ఎక్కడా వెనుకబడి లేము. ప్రతినెలా 8న కేపీఐల ఆధారంగా జీఎస్‌డీపీ రూపొందించాలి. 19 నెలల్లో అగాధం, అంధకారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేశాం. మూడు నెలలకోసారి ప్రభుత్వ ప్రగతి పనుల పురోగతిపై బేరీజు వేస్తున్నాం. సంక్షేమ పథకాలు అవసరమా? అనే చర్చ సరి కాదు. పేదలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు అవసరమే. నెలవారీగా సమీక్షలు చేస్తూ క్షేత్రస్థాయిలో పనులు బేరీజు వేసుకోవాలి. కలెక్టర్లు, ఇన్‌ఛార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో పనులు జరిగేలా చూడాలి. ఏపీలో కార్యక్రమాలు, టెక్నాలజీ వినియోగం ఎలా ఉందో అంచనా వేయాలి చట్టాలన్నీ సవరించుకుని అనవసరమైనవి తొలగించనున్నట్లు సీఎం తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అడ్డుపడే చట్టాలను అసెంబ్లీలో సవరిద్దామన్నారు. ప్రస్తుతం వృద్ధిరేటు 9.88 శాతం ఉండగా త్వరలో డబుల్ డిజిట్ సాధించాలని సీఎం ఆదేశించారు. సాగునీటి కోసం ఇప్పటివరకూ రూ.24 వేల కోట్లు ఖర్చు చేశామని, విశాఖలో గూగుల్‌తో పాటు ఇతర సంస్థలు డేటా సెంటర్ల ఏర్పాటు చేస్తున్నాయని, విద్యుత్ రంగంలో ట్రూఅప్ నుంచి ట్రూడౌన్ చేసే పరిస్థితికి వచ్చినట్లు ఆయన వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో నడుస్తుందన్నారు. రూ.వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు, మరో రూ.3 వేల కోట్లతో నిర్మాణాలు చేపట్టినట్లు సీఎం వివరించారు. వచ్చే మూడేళ్లలో మోస్ట్ లివబుల్ సిటీగా అమరావతిని మారుస్తామని స్పష్టం చేశారు. మార్చిలోపు ఆ సమస్యలు తీర్చాలి: రైతులకు గిట్టుబాటు ధర కింద రూ.1100 కోట్లు ఖర్చు పెట్టినట్లు చంద్రబాబు తెలిపారు. అస్తవ్యస్తం చేసిన రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సమస్యలు పడుతున్నామన్నారు. ఆనాటి సీఎం ఇంటి పక్కన హెలిప్యాడ్ కోసం ప్రైవేటు వ్యక్తి స్థలం ఇవ్వకపోతే అతని ఇంటిని 22ఏ కింద పెట్టారన్నారు. దానిపై ఫిర్యాదు చేస్తే పరిశీలిస్తున్నట్లు సీఎం వివరించారు. ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నామని, గుట్టలుగా పేరుకుపోయిన అక్రమాల చెత్తను మార్చిలోపు తొలగించాలి సీఎం అధికారులకు సూచించారు. కొందరు మంత్రులు, అధికారులే కాదు అందరూ పనిచేస్తే మంచి ఫలితాలు అందుతాయని సీఎం సూచించారు. ప్రభుత్వ పాలసీల వల్ల అనుకున్న లక్ష్యాలను నెరవేరుస్తున్నామని, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రాధాన్యంగా సాగుతున్నట్లు సీఎం పేర్కొన్నారు.

# సాఫ్ట్ గా మాధవ్.. ఇక పెరిగేది ఎలా

**విశాఖపట్టణం :** దక్షిణాదిలో ఏపీలో మాత్రమే బీజేపీకి చెప్పుకోదగ్గ స్రెంథ్ లేదు. ఒంటరిగా పోటీ చేస్తే ఒక్క సీటు కూడా వచ్చే సీన్ లేదు. అందుకే కూటమిలో భాగంగా ఉంటూనే..నవ్యాంధ్రలో కమల వికాసం కోసం ఎత్తులు వేస్తున్నారు జాతీయ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నిర్వహించడం తప్ప.. గ్రామస్థాయి నుంచి పార్టీ నిర్మాణం కోసం, క్యాడర్ బలోపేతం కోసం అధ్యక్షుడిగా మాధవ్ కొత్తగా చేస్తున్నదేమి లేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అధ్యక్షుడు చేపడుతున్న కొద్దిపాటి యాక్టివిటీకి కూడా పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల నుంచి కోఆపరేషన్ లేదని క్యాడర్ ఆవేదన వ్యక్తం చేస్తోంది. 2019లో ఒంటరిగా పోటీ చేసి ఓట్లు తెచ్చుకోవడం తప్ప..ఒక్క సీటు కూడా గెల్వలేకపోయింది బీజేపీ. 2024కు వచ్చే సరికి కూటమిగా జత కట్టి..అసెంబ్లీతో పాటు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏపీ నుంచి ప్రాతినిధ్యం దక్కించుకుంది. కమలనాథులు. ఇప్పటికంటే ఇంకింత బలంగా..మరింత స్ట్రాంగ్‌గా నిలబడేందుకు సరికొత్త స్ట్రాటజీస్ ప్లే చేస్తున్నారు. అందుకే ఓ చేతిలో బీజేపీ జెండా..ఇంకో చేతిలో కూటమి అజెండాతో..కలిసి నడుద్దామ్. పార్టీ కోసం కష్టపడుదామంటూ ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పిలుస్తున్నారు. కానీ సీనియర్ లీడర్లలో మాత్రం ఆ దూకుడు కనిపించట్లేదట.అదే కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు దూసుకెళ్తున్న స్పీడుగా..కమలనాథులు ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారట. దీంతో ఏపీలో బీజేపీ మినహా మిగతా రాజకీయ పార్టీలన్నీ యాక్టీవ్‌గానే ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. అధికార కూటమి కీలకంగా ఉన్న టీడీపీ..మళ్లీ పవర్‌లోకి రావాలని ఎత్తులు వేస్తున్న వైసీపీ..ఎక్కడా తగ్గట్లేదు. రేపే ఎలక్షన్స్ ఉన్నాయన్నట్లుగా ఆ రెండు పార్టీలు ఎప్పుడూ సూపర్ యాక్టీవ్‌గా ఉంటున్నాయి.జనసేన కూడా అటు పార్టీ నిర్మాణంలోనూ ఇటు పొలిటికల్‌గాను దూకుడు మీదుంది. చివరికి కాంగ్రెస్ పార్టీ కూడా ఏదొక హడావుడి చేస్తూనే ఉంటుంది. పార్టీకి క్యాడర్, లీడర్లు లేకపోయినా షర్మిల చేసే పొలిటికల్ కామెంట్స్ నిత్యం ప్రజల్లో చర్చనీయాంశం అవుతున్నాయి. కానీ ఏపీలో బీజేపీ మాత్రం అంత యాక్టీవ్‌గా కనిపించట్లేదన్న చర్చ ఉంది.ఏపీలో కూటమిలో భాగస్వామిగా ఉన్నా అటు ప్రభుత్వంలోనూ ఇటు పొలిటికల్ గాను పార్టీ యాక్టివిటీ చాలా తక్కువ. ఇక పార్టీ బలోపేతం కోసం, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బలమైన ప్రయత్నాలేమి జరగడం లేదని కార్యకర్తలే చర్చించుకుంటున్న పరిస్థితి. దీనికి కారణం బీజేపీ కీలక నేతలు సైలెంట్ మోడ్‌లో



ఉండటమే అంటున్నారు.కేంద్రంలో అధికారంలో ఉంటూ..చాలా రాష్ట్రాల్లో పవర్‌లో కొనసాగుతూ..ఏపీ ప్రభుత్వంలో కీరోల్ ప్లే చేస్తున్నప్పటికీ..ఏపీలో మాత్రం ఆశించినంతగా కమలం లీడర్లు దూకుడు ప్రదర్శించడం లేదంటున్నారు. పక్కనే ఉన్న తెలంగాణలో బీజేపీ లీడర్లు అధికారంలోకి వచ్చేది తామేనని చెప్పుకుంటూ..అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్‌ను ఢీకొడుతూ ముందుకెళ్తుంటే..ఏపీ బీజేపీ లీడర్లు పార్టీని గాలికి వదిలేశారని క్యాడర్ బాణాలు ఎక్కుపెడుతోంది.ఏపీలో బీజేపీకి 12 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ఒక ఎమ్మెల్సీతో పాటు రాష్ట్ర ప్రభుత్వంలో ఒక మంత్రి ఉన్నారు. ఏపీ నుంచి గెలిచిన ముగ్గురు బీజేపీ ఎంపీల్లో భూపతిరాజు శ్రీనివాసవర్మ కేంద్రమంత్రిగా ఉన్నారు. వీరికి తోడు పార్టీలో సీనియర్ నేతలు ఉన్నారు. వీరెవరూ పార్టీ బలోపేతం కోసం ప్రత్యేక చొరవ చూపట్లేదని కార్యకర్తలే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కేంద్రం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేలా ఎలాంటి యాక్టీవిటీ చేపట్టకపోవడంతో పాటు..పొలిటికల్ ఇష్యూస్‌పై కూడా ఒక్కరూ నోరెత్తకపోవడం చర్చనీయాంశంగా మారింది. లీడర్లే సైలెంట్ మోడ్‌లో ఉండటంతో ఏపీ బీజేపీపై ప్రజల్లో చర్చకే ఆస్కారం లేకుండా పోయిందంటున్నారు. అధ్యక్షుడిగా మాధవ్ ఉన్నప్పటికీ ఆయన వాయిస్ పెద్దగా ప్రజలోకి వెళ్లడం లేదనేది రాజకీయ వర్గాల్లో చర్చ.ఇలాంటి పరిస్థితుల్లో మెల్లగా పార్టీని బలోపేతం చేసుకుంటూ పోతే చట్టసభల్లో తమ ప్రాతినిధ్యాన్ని ఇంకా పెంచుకునే అవకాశం ఉంటుంది. కానీ ఆ దిశగా ఏపీ బీజేపీ నేతలు చేస్తున్న ప్రయత్నాలేమి లేవంటున్నారు కార్యకర్తలు. త్వరలోనే స్థానిక, మున్సిపోల్స్ ఎన్నికలు రాబోతున్నాయి. స్థానిక, పురపోరు కోసం పార్టీని సన్నద్ధం చేసేందుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ద్వితీయ శ్రేణి నేతలు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారుఅధికారంతో సంబంధం లేకుండా పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలు..నేతలు..ఏపీ బీజేపీ నేతల తీరుపై తీవ్ర అసహనంతో ఉన్న పరిస్థితి. కూటమిలో టీడీపీ, జనసేన తమ పార్టీలను మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తుంటే బీజేపీ లీడర్లు మాత్రం పార్టీని పట్టించుకోవడమే మానేశారన్న విమర్శలు కమలం పార్టీలో కాక పుట్టిస్తున్నాయి.

# టీడీపీలో ఫైర్ బ్రాండ్ మహిళా లీడర్లు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ విజయ పరంపరకు మహిళా నేతలు నేడు అసలైన పిల్లర్లుగా నిలుస్తున్నారు. ముఖ్యంగా రెడ్డప్పగారి మాధవీరెడ్డి, మంత్రి సవిత, హోంమంత్రి వంగలపూడి అనిత, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, మంత్రి సంధ్యారాణి వంటి నేతలు నేడు అసెంబ్లీలోనూ, బయటా తమ గళాన్ని వినిపిస్తూ ప్రత్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. వీరిలో కొందరు రాజకీయ వారసత్వంతో వచ్చినా, మరికొందరు సామాన్యులుగా రాజకీయాల్లోకి వచ్చినా.. తమదైన శైలిలో అరాచక శక్తులపై పోరాడుతూ పార్టీలో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకున్నారు.రాయలసీమ గడ్డపై భూమా అఖిలప్రియ, గౌరు చరిత రెడ్డి వంటి వారు చూపుతున్న తెగువ రాజకీయాన్ని మరో స్థాయికి తీసుకువెళ్లింది. అరాచక పార్టీగా ముద్రపడిన వైసీపీ నాయకుల బెదిరింపులకు వెరవకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలకు అండగా నిలవడంలో వీరు ముందుంటున్నారు. అలాగే గౌతు శిరీష, యువ నేత బండారు శ్రావణి శ్రీ వంటి వారు తమ వాగ్ధాటితో, కార్యదక్షతతో మెరుస్తున్నారు. వీరంతా కేవలం పదవుల కోసం కాకుండా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న తీరు టీడీపీని మహిళా పక్షపాత పార్టీగా గట్టిగా నిలబెట్టింది. గత ప్రభుత్వ హయాంలో వీరు ఎదుర్కొ న్న వేధింపులు, పెట్టిన అక్రమ కేసులు వీరిని మరింతగా రాటుదేల్చాయే తప్ప ఎక్కడా వెనక్కి తగ్గించలేకపోయాయి. చంద్రబాబు నాయుడు దూరదృష్టితో టీడీపీలో మహిళలకు లభిస్తున్న ప్రాధాన్యత నేడు ఫలితాలను ఇస్తోంది. నారీ శక్తి ని కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, నిర్ణయాధికారాల్లో భాగస్వాములను చేయడం వల్లే వీరు స్వతంత్రంగా , ధైర్యంగా తమ నిర్ణయాలను వెల్లడించగలుగుతున్నారు. ఈ ఫైర్ బ్రాండ్ మహిళా నేతలు చూపిస్తున్న చురుకుదనం సోషల్ మీడియాలో సైతం సెన్సేషన్ సృష్టిస్తోంది. తమ మీద దాడి జరిగినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినా.. రెట్టింపు వేగంతో కౌంటర్ ఇస్తూ ప్రత్యర్థి పార్టీలకు చుక్కలు చూపిస్తున్నారు.ఏపీ రాజకీయాల్లో ఈ మహిళా నేతలు ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. వీరంతా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి ఎదుగుతారనడంలో ఎలాంటి సందేహం లేదు. టీడీపీ బలోపేతానికి వీరు చేస్తున్న కృషి, పార్టీకి ఇస్తున్న నైతిక బలం వెలకట్టలేనిది. ధైర్యానికి నిలువుటద్దంలా నిలుస్తూ, ప్రజాసేవలో దూసుకుపోతున్న ఈ మహిళా మణులు తెలుగు జాతి గర్వించదగ్గ నాయకురాళ్లుగా గుర్తింపు పొందుతున్నారు. అరాచకంపై వీరు సాగిస్తున్న ఈ ధర్మ యుద్ధం రాష్ట్ర ప్రగతికి , మహిళా సాధికారతకు ఒక గొప్ప నిదర్శనం.

## హెల్త్‌హబ్‌గా ఆంధ్రప్రదేశ్

సేవలు పెరిగిపోయాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డిజిటల్ హెల్త్‌హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2025-26లో ప్రత్యేక ఆరోగ్య సంస్కరణల్లో భాగంగా 'సంజీవని'ని ప్రకటించారు. ఇందులో భాగంగా డిజిటల్ హెల్త్ కార్డ్‌లను ప్రయోగాత్మకంగా 2025లో చిత్తూరు జిల్లాలోని కుప్పం నియోజకవర్గంలో ప్రారంభించారు. ప్రతీ పౌరుడికి డిజిటల్ హెల్త్ రికార్డ్స్ అందించడం ద్వారా మెరుగైన ఆరోగ్య సేవలు అందిచడమే దీని ప్రధాన లక్ష్యం. జబ్బు బారిన పడకముందే ముందస్తు చికిత్స చేయడమే కాకుండా, ఏఐ విశ్లేషణ ద్వారా వ్యాధిని ముందే గుర్తించడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. దీంతో ప్రజలకు సులభంగా ఆరోగ్య సేవలు అందించవచ్చని నిపుణులు తెలుపుతున్నారు. సంజీవని ద్వారా ప్రజల ఆరోగ్య రికార్డులు డిజిటలైజ్ చెయ్యవచ్చు. వారి అనారోగ్య పరిస్థితుల వివరాలు తెలుసుకోవడం ద్వారా వ్యాధి సోకకముందే నివారణపై దృష్టి సారించగలిగే అవకాశం ఉంటుంది. ఏఐ ఆధారిత విశ్లేషణల ద్వారా ఎక్కువ మంది ప్రజలను ఇబ్బంది పెడుతున్న వ్యాధులను గుర్తించి, వాటి నివారణపై దృష్టి సారిస్తుంది.

**డిజిటల్ హెల్త్ రికార్డుల్లో ఉండే సమాచారం- వాటి వల్ల ప్రయోజనాలు**

ప్రతి పౌరుడి ఆరోగ్య రికార్డులు డిజిటల్ రూపంలో ఉంటాయి

సంబంధించిత వ్యక్తిగత వైద్య చరిత్ర

ఆరోగ్య పరీక్షల ఫలితాలు

ఆ వ్యక్తికి ఏవైనా వ్యాధి లక్షణాలు ఉన్నట్లైతే దాంతో పాటు ప్రిస్క్రిప్షన్స్ కూడా ఉంటుంది

ఈ డేటా ద్వారా అతడు అనారోగ్య కారణాలతో ఏ వైద్యుడి వద్దకు వెళ్లినా రిపోర్టులు వెంటనే పొంది చికిత్స వేగంగా జరుగుతుంది.

డేటా ఆధారంగా ప్రతీ ప్రాంతంలో అత్యధికంగా ఉన్న ఆరోగ్య సమస్యలను గుర్తించి, ముందస్తు చికిత్స, నివారణ కార్యక్రమాలు చేపడతారు.

ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చెయ్యడం ద్వారా అవరమైన సేవలు పొందుతారు.

ప్రస్తుతం పలు ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య శిబిరాలు నిర్వహించి బీపీ, షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్స్ వంటి టెస్టులు చేసి సేవలు అందజేస్తున్నాయి.

డిజిటల్ హెల్త్‌కార్డు ద్వారా ఇన్స్యూరెన్స్‌తో పెద్ద మొత్తంలోని బిల్స్‌పై ఆర్థిక భారం తగ్గుతుంది.

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అధునాతన వైద్యం అందించే అవకాశం ఉంటుంది.

సంజీవని ప్రాజెక్ట్‌తో పాటు ఉచిత క్యాష్‌లెస్ హెల్త్ ఇన్స్యూరెన్స్ కూడా అమలయ్యేలా ఏర్పాటు చేశారు. 2026 జనవరి 1 నుంచి విస్తరణకు ప్రణాళికలు రూపొందించారు. ఈ ఏడాది దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 'సంజీవని' ద్వారా జులై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్ చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు.

## డైరక్ట్ ఫైట్ కు కూటమి

**తిరుపతి :** ఏపీ పాలిటిక్స్‌లో కొద్దిరోజులుగా కల్తీ నెయ్యి వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. స్పెషల్ సిట్ సుప్రీంకోర్టుకు రిపోర్ట్ సబ్‌మిట్ చేయడంతో..ఆల్ ఆఫ్ సడెన్‌గా ఏపీ రాజకీయాల్లో అగ్గి రాజుకుంది. అప్పటికే రగులుతున్న ఏపీ పాలిటిక్స్‌లో సిట్ నివేదిక అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది. అప్పటినుంచి వివాదం సరికొత్త మలుపు తీసుకుంది. ఏకంగా కూటమిపై వైసీపీ ముప్పేట విమర్శల దాడికి దిగడమే కాదు..జంతువుల కొవ్వు అంటూ చేసిన వ్యాఖ్యలన్నీ తప్పేనని తేలిపోయిందని అటాక్ స్టార్ట్ చేసింది.చంద్రబాబు, పవన్ గతంలో చేసిన కామెంట్స్‌పై ఇప్పుడు దుమ్మెత్తిపోస్తూ వైసీపీ సోషల్ మీడియా, ఆ పార్టీ సానుభూతిపరులు, ఫ్యాన్ పార్టీ ముఖ్య నేతలకు తగ్గేదేలే అంటూ కూటమి టార్గెట్‌గా కామెంట్స్ చేస్తూనే ఉన్నారు. ఇంతలోనే మాజీమంత్రి అంబటి రాంబాబు నోరు జారడం..ఆయన ఇంటిపై దాడి, వెంటనే అంబటి అరెస్ట్ ఇలా అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయ్. ఈ పరిస్థితుల్లో ఎలా రియాక్ట్ కావాలో..కూటమి పెద్దలకు అర్థం కాని పరిస్థితి. కాస్త టైమ్ తీసుకుని అన్ని విషయాలను గమనించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ అటాక్ మోడ్‌లోకి దిగిపోయారు.ఇదే టైమ్‌లో అధికార కూటమి పార్టీల మధ్య సరికొత్త ఐక్యతకు రూట్ వేశారు. వైసీపీ విమర్శలు, సిట్ రిపోర్ట్, వైసీపీ నేతల ఇళ్లపై దాడి..ఇలాంటి అంశాల మధ్య కాస్త డిఫెన్స్ పడ్డట్లు కనిపించిన టీడీపీ, జనసేన, బీజేపీలు ఎదురుదాడికి దిగాయి. తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం భక్తుల సెంటిమెంట్‌కు సంబంధించిన అంశంగానే కాకుండా, రాజకీయ అస్తిత్వ పోరాటంగా మారింది. స్టార్టింగ్‌లో ఈ విషయంలో కొంత తడబడినట్లు కనిపించిన అధికార కూటమి..ఇప్పుడు ఫుల్ అలర్ట్ అయి వైసీపీ అలిగేషన్స్‌కు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఏకంగా కూటమి పార్టీల ముఖ్యనేతల సమావేశం..చంద్రబాబు, పవన్, పీవీఎన్ మాధవ్ మీడియా బ్రీఫింగ్ చూసిన తర్వాత..కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో సీరియస్ యాక్షన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోందిసిట్ రిపోర్ట్, సుప్రీంకోర్టు వ్యాఖ్యలను అస్త్రాలుగా చేసుకుని వైసీపీ దూకుడు పెంచింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలంటూ వైసీపీ చేస్తున్న డిమాండ్లు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేయాలని కూటమి రివర్స్ స్ట్రాటజీ ప్లే చేస్తోంది. కేవలం ప్రభుత్వపరంగానే కాకుండా, రాజకీయంగా కూడా గట్టి సమాధానం ఇవ్వకపోతే తప్పుడు సంకేతాలు వెళ్తాయని..ఉమ్మడిగా మీడియా ముందుకు రావడం కీలక మలుపుగా మారింది. వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మూడు పార్టీల ప్రతినిధులతో కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయడం కూడా వ్యూహంలో భాగమే అంటున్నారు.గ్రౌండ్ లెవల్‌లో ప్రజలకు కల్తీ జరిగిన తీరును, గత ప్రభుత్వ హయాంలో జరిగిన టెండర్ల ప్రక్రియను వివరించాలని డిసైడ్ అయ్యారట. సిట్ చెప్పిందేంటి..వైసీపీ చేసుకుంటున్న ప్రచారమేంటన్న దానిపై కూడా ప్రజలకు నేరుగా ఎక్స్‌ప్లెయిన్ చేయడంతో పాటు, సోషల్ మీడియాలో విపక్షాలు చేస్తున్న నెగటివ్ ప్రచారాన్ని మూడు పార్టీల ఐటీ విభాగాలు సమన్వయంతో తిప్పికొట్టాలని నిర్ణయం తీసుకున్నారట.సిట్ రిపోర్ట్‌పై వైసీపీ హడావుడి చేస్తోందని, వాళ్ల ప్రచారాన్ని అదే స్థాయితో తిప్పికొట్టేందుకు వ్యూహరచన సిద్ధం చేశారట. ప్రభుత్వం వాయిస్‌గా కంటే కూటమి నేతల గళం బలంగా వినిపిస్తేనే వైసీపీని దూకుడును కంట్రోల్ చేయొచ్చని భావిస్తున్నారట. కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో అసలు నిందితులను వదలొద్దని..స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకునేలా ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నారట. ఈ అంశంలో కూటమి పార్టీల మధ్య కోఆర్డినేషన్ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నుంచి త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసి..సమన్వయంతో ముందుకెళ్లాలనే ఆలోచనకు వచ్చారట.మొదట మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్, కందుల దుర్గేశ్‌తో కమిటీ వేయాలని భావించారట. అయితే, ఈ నెల 11 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండటంతో మంత్రులు బిజీగా ఉంటారన్న ఉద్దేశంతో మూడు పార్టీల నుంచి ముగ్గురు కీలక నేతలతో కమిటీ ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారట. ఓవరాల్‌గా వైసీపీ దూకుడుకు బ్రేకులు వేసేలా..అటాక్ మోడ్‌లో వెళ్లాలనేది కూటమి పెద్దలు ఆలోచనగా చెబుతున్నారు. ఈ ఉమ్మడి పోరాటం కేవలం కల్తీ నెయ్యి అంశానికే పరిమితం కాకుండా, భవిష్యత్‌లో రాజకీయ అంశాలు, ఎన్నికల సమరం.. ఐక్య పోరాటానికి టర్నింగ్ పాయింట్‌గా మారే అవకాశం ఉంది.

## మాటల్లేవా....

**గుంటూరు :** తెలుగు సినిమా ఇండస్ట్రీలో పవన్ కళ్యాణ్ కి చాలా మంచి క్రేజ్ అయితే ఉంది. ఆయన నుంచి వచ్చిన ప్రతి సినిమాలో ఏదో ఒక వైవిధ్యమైతే ఉంటుంది. ప్రతి ప్రేక్షకుడిని థియేటర్ కి రప్పించడం ఆయన కీలకపాత్ర వహిస్తూ ఉంటాడు?అలాంటి పవన్ కళ్యాణ్ నుంచి వచ్చే ప్రతి సినిమా ప్రేక్షకులను మెప్పిస్తుంది. తన అభిమానులు సైతం అతని సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. గత సంవత్సరం ఓజీ సినిమాతో సూపర్ సక్సెస్ ని సాధించిన ఆయన ఈ సంవత్సరం 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు? ఈ సినిమా ఎలా ఉండబోతుంది అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ అటు పాలిటిక్స్ లో బిజీగా ఉంటూనే సినిమాలను చేస్తూనే తన అభిమానులను అలరించే ప్రయత్నం చేస్తున్నాడు?ఇక ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఇండస్ట్రీలో ఉన్న కొంతమంది నటులతో మాట్లాడటం లేదనే వార్తలు వైరలవుతున్నాయి. బేసిగ్గా పవన్ కళ్యాణ్ ఎవరితో గొడవ పెట్టుకోడు. ప్రొఫెషన్ పరంగా మాత్రం ఆయన ఎవరి పని వాళ్ళు చేసుకుంటే బాగుంటుందనే ఆలోచనలో ఉంటాడు.ఇలాంటి నటుడు తన క్లోజ్ ఫ్రెండ్ అయిన అలీ వైసీపీ పార్టీలోకి వెళ్లి పవన్ కళ్యాణ్ దూషిస్తూ కొన్ని మాటలు మాట్లాడడంతో ప్రస్తుతం ఇప్పటికీ అతనితో పవన్ కళ్యాణ్ మాట్లాడడం లేదట. ఒకవేళ అలీ కనక పవన్ కళ్యాణ్ తోనే ఉండుంటే ఇప్పుడు అలీ చాలా మంచి పొజిషన్లో ఉండేవాడు. పాలిటిక్స్ లో కూడా తను రాణించే అవకాశమైతే ఉండేది.కానీ అలా కాకుండా వైసీపీ పార్టీ లోకి వెళ్లి తప్పు పని చేశారని చాలామంది అతన్ని విమర్శిస్తున్నారు. ఇక ఏది ఏమైనా కూడా పవన్ కళ్యాణ్ కి అత్యంత ఆత్మీయుడైన అలీ వేరే పార్టీలో చేరడాన్ని పవన్ కళ్యాణ్ జీర్ణించుకోలేకపోయాడు.

# ఆర్థిక అంశాలలో అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, ఫిబ్రవరి 9:( సమయం ) :** ఆర్థిక అంశాలలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆర్థిక అక్షరాస్యతపై రూపొందించిన గోడ పత్రికలను అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ,పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ప్రతి పౌరుడికి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఆన్ లైన్ లో జరుగుతున్న మోసాల గురించి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ప్రస్తుతం మనం అధికంగా ఫోన్ ద్వారా లావాదేవీలు చేస్తున్నామని, సైబర్ నేరగాళ్ళు మన ఫోన్ నుంచి సమాచారం సేకరించి బ్యాంకులో ఉన్న డబ్బును దోచే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.ప్రముఖ వైద్యులు, వ్యాపార వేత్తలు కూడా సైబర్ మోసాలకు గురయ్యారని అన్నారు. మన ఫోన్ పాస్ వర్డ్ 6 నెలలకు ఒకసారి మారుస్తూ ఉండాలని, ముఖ్యమైన ఖాతాలకు తప్పనిసరిగా 2 ఫ్యాక్టర్ అతెంటికేషన్ పెట్టాలని, కె.వై.సి. వివరాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్.ఎం.ఎస్. లో వచ్చే ఫ్రాడ్ లింకులను మనం క్లిక్ చేయవద్దని, ఫోన్ కాల్ లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ.టి.పి, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు ఎవరికి ఇవ్వవద్దని అన్నారు. వాట్సాప్ ద్వారా కలెక్టర్, ఉన్నతాధికారుల పేర్ల మీద మెసెజ్ చేస్తూ డబ్బులు అడుగుతూ మోసం చేస్తున్నారని, మనం ఒకరికి డబ్బులు పంపే ముందు ఒకటికి రెండుసార్లు ధృవీకరించుకోవాలని అన్నారు.ఫోన్ లో అడ్డమైన యాప్ లను డౌన్ లోడ్ చేయవద్దని, యాప్ లకు అనుమతులు ఇచ్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మన కుటుంబానికి ఎటువంటి భీమా తీసుకోవాలి, మనం పెట్టుబడులు పెట్టే సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి వంటి అంశాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. మన ఇంటిలో ఉన్న వృద్దులను కూడా సైబర్ నేరాల పట్ల జాగృతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, ఎల్డిఎం ఏ. రవిప్రసాద్, టిజిబి రీజనల్ మేనేజర్ ఏ. ప్రసన్న కుమార్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ శ్రీ రామ్ బరన్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పరకాల పురపాలక ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజెషన్ పూర్తి

● జిల్లా ఎన్నికల పరిశీలకులు శివ కుమార్ నాయుడు,

● జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సమక్షంలో మూడో ర్యాండమైజేషన్



**హనుమకొండ ఫిబ్రవరి9( సమయం న్యూస్).:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల పురపాలక ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ను సోమవారం పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు కె. శివ కుమార్ నాయుడు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ సమక్షంలో ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. పరకాల పురపాలక సంఘంలో 22వార్డులకు ఈ నెల 11న ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఎన్నికల విధులను నిర్వర్తించే పోలింగ్, అదనపు పోలింగ్ అధికారులు, ఓపీవోల ఆయా వార్డులకు ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. 22 వార్డులకు 44 పోలింగ్ కేంద్రాలు ఉండగా 44మంది పోలింగ్ అధికారులు, అదనంగా తొమ్మిది మంది (ఇరవై శాతం )మొత్తంగా 53మంది, అదనపు పోలింగ్ అధికారులు 44 మంది (ఇరవై శాతం) అదనంగా కలిపి 53మంది, ఓపీవోలు 132 మంది, అదనంగా ఇరవై శాతం కలిపి 158మంది, అదేవిధంగా రిజర్వు సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు చేశారు.ఈ సందర్భంగా పరకాల పురపాలక కమిషనర్ అంజయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి సుష్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మూడవ ర్యాండమైజేషన్ పూర్తి

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.




11వ తేదీన జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా ర్యాన్డమైజేషన్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పూర్తిగా పాటిస్తూ సిబ్బందిని కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు.ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అలాగే ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఎన్నికల సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులపై పూర్తి అవగాహనతో, సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

● హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

● హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం- 118 అర్జీలు



**హనుమకొండ ఫిబ్రవరి9( సమయం న్యూస్).:** ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ ప్రజల నుండి 118 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలను సంబంధిత అధికారులు త్వరగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రా, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు పాల్గొన్నారు.

## సినిమా, నిర్మాణ రంగాలలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

● ఆసక్తిగల అభ్యర్థులు ఫిబ్రవరి 20 లోపు దరఖాస్తు సమర్పించాలి

● 3 నెలల పాటు ఉచిత నైపుణ్య శిక్షణ



**పెద్దపల్లి, ఫిబ్రవరి -09( సమయం న్యూస్).:** సినిమా , నిర్మాణ రంగాలలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు అందిస్తున్నామని ఆసక్తి గల వారు జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో 3 నెలల పాటు సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్, డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ స్కిల్, డిజిటల్ డిజైన్ ఉ సోషల్ మీడియా మేనేజ్మెంట్ , కన్స్ట్రక్షన్ సేఫ్టీ, మెకానికల్, కన్స్ట్రక్షన్ ఎలక్ట్రిషన్ ఎన్విరాన్మెంటల్, సర్వేయర్, సూపర్వైజర్, మెకానికల్ ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫినిషింగ్ స్కూల్ ప్రోగ్రాం వివిధ కోర్సులలో నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. సినిమా కోర్సు కు 10వ తరగతి, నిర్మాణరంగ కోర్సులకు డిప్లమా, ఐటిఐ, బీటెక్ ఉత్తీర్ణత ఉండాలని, హైదరాబాద్ కొండాపూర్ లోని న్యాక్ అకాడమీలో శిక్షణ ఉంటుందని అన్నారు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కోర్సు పట్ల ఆసక్తి గల వారు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో రూమ్ నెంబర్ 225 లో గల జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో సంబంధిత ధృవ పత్రాలతో తమ పేర్లు ఫిబ్రవరి 20 లోపు నమోదు చేసుకోవాలని , ఇతర వివరాలకు 9963313318, 9000294176 నెంబర్ల నందు సంప్రదించాలని ఆ కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**జనగాం ఫిబ్రవరి9( సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జనరల్ అబ్జర్వర్ నర్సింహా రెడ్డి ల సమక్షంలో సోమవారం నిర్వహించారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ ని నిర్వహించారుఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు.మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న జనగాం, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు.జనగాం మున్సిపాలిటీ కి సంబందించి.. 30 వార్డ్స్ లో 66 పోలింగ్ స్టేషన్స్ కి 20% రిజర్వ్ తో 80 PO,80 APO,240 ఓపీవో, లు స్టేషన్ ఘనపూర్ కి సంబందించి...18 వార్డ్స్ కి 36 పోలింగ్ స్టేషన్స్ కి 20% రిజర్వ్ తో44 ప్రిసైడింగ్,44 సహాయ, 132 OPO లను ర్యాండమైజేషన్ ద్వారా నియమించారు.జనగాం మున్సిపాలిటీ కి సంబందించి 26 పోలింగ్ లొకేషన్ లకు 28 మంది, ఘనపూర్ కి సంబందించి 7 లొకేషన్ లకు 9 మంది మైక్రో అబ్సర్వర్ లను కూడా ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారుఈ కార్యక్రమం లో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, నోడల్ అధికారి హౌసింగ్ పీడీ మాత్రు నాయక్, జుణవీ గౌతమ్ పాల్గొన్నాం



## అంధకారంలో బస్తీలు -పట్టించుకోని అధికారులు, నాయకులు..!

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 9** రాజధాని నగరశీ లోని ఖైరతాబాద్ నియోజకవర్గం పరిసర ప్రాంతంలో గల బస్తిల, కాలనీలలో అధికారుల, నాయకుల నిర్లక్ష్యం వలన నెలకు పలుమార్లు ఆయా ప్రాతలలో వీధిదీపాలు లేక అవి అంధకారంలో ఉన్నా పట్టించుకోవడం లేరని బస్తేల, కాలనీల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. సామాన్య రోజులలోనే కాకుండా పండుగ రోజుల్లో సైతం చీకటి ఆలుముకుని ఉందంటున్నారు. నామమాత్రంగా అక్కడక్కడా వీధి దీపాలు వేసి మిగతా చోట్ల వేయక పోవడం వల్ల జిహెచ్ఎంసి అధికార్ల, నాయకుల సమన్వయ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుశీది.ఏ ఒక్కరికి చీమకుట్టి నట్టు లేదని అక్కడి ప్రజలు విమర్శలు చేస్తున్నారు.ఈ సమస్య ఇటీవల ఆయా బస్తీలు, కాలనీలు అంధకారంలో ఉంటు న్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.ముఖ్యం గా బిజెర్ నగర్, మారుతీనగర్, రాజనగర్, ఎం. ఎస్. మక్త, గాంధీనగర్, వి. ఆర్. కాలోని, బుడగజంగంబస్తీ, చింతల్బస్తీ, తుమ్మలబస్తీ తదితర ప్రాశీతాలలో ఇలాంటి సమస్య తలెట్టిందని స్తానికంగా ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఆ సమస్యకు పరిస్కార మార్గం చూపాలని వారు కోరుతున్నానురు.

## బైక్ ర్యాలీ, సభలలో ఎం.ఎల్.ఎ. కార్పొరేటర్ లు..

**ఖైరతాబాద్, ఫిబ్రవరి9:** ఈ నెల 11వ తేదిన జరిగేమున్సిపల్ ఎన్నికల్లో అన్ని మున్సిపాలిటీలలో భారీ విజయం సాదించాలని అమంగల్ శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,ఖైరతాబాద్ కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి. విజయారెడ్డి లు పాల్గొశీన్నారు.ఈ సందర్భంగా వారు ఆమంగల్ పరిది లోని అన్ని మున్సిపాలిటీలను గెలుచుకోవాలని వారు పిలలుపునిచ్చారు. వారితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం సాయంత్రం 5 గంటలతో ముగింపు

● జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS




**వికారాబాద్, ఫిబ్రవరి,09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలకు నిర్వహిస్తున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల నిబంధనలు మరియు ప్రవర్తనా నియమావళి ప్రకారం సోమవారం సాయంత్రం 5.00 గంటలతో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS తెలిపారు.ప్రచారం ముగిసిన అనంతరం అమల్లోకి వచ్చే ప్రచార నిషేధ కాలం (సైలెన్స్ పీరియడ్) సమయంలో ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారం, మైక్‌లు, లౌడ్ స్పీకర్లు, ప్రచార వాహనాలు, పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు లేదా ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి అనుచరులు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. అలాగే, సైలెన్స్ పీరియడ్ సమయంలో సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా ఎలాంటి ఎన్నికల ప్రచారం, అభ్యర్థులకు అనుకూలంగా లేదా వ్యతిరేకంగా సందేశాలు పంపడం నిషేధమని తెలిపారు.ఈ అంశంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఉల్లంఘనలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలింగ్ రోజు ప్రశాంతంగా,స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా మరియు నిర్భయ వాతావరణంలో జరగేలా జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించడం జరిగింది అని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ మరియు క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలు, అక్రమ మద్యం రవాణా, నగదు పంపిణీ,బెదిరింపులు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు సూచనలు చేస్తూ, ఎన్నికల నిబంధనలను గౌరవించి, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు అధికారులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఇూూ కోరారు.

## బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యం 1,2 వార్డుల ప్రచారంలో హోరెత్తించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



**చేవెళ్ల ఫిబ్రవరి: 09:( సమయం న్యూస్) :** చేవెళ్ళ మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయం రాజేంద్రనగర్ ఇన్‌ఛార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు.చేవెళ్ళ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు చేవెళ్ళ మున్సిపాలిటీలోని 1వ వార్డు మరియు 2వ వార్డులలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పర్యటించి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 1వ వార్డు అభ్యర్థి దూత మల్లేష్ మరియు 2వ వార్డు అభ్యర్థి డప్పు చందు లతో కలిసి ఇంటింటి ప్రచారం చేసి అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు..ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..అభివృద్ధికే పట్టం కట్టండి గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు ,ఇప్పుడు రెండు ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ విధ్వంసం తో విసిగి పోయిన ప్రజలు,బిఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపిస్తారాని అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక్ రెడ్డి కి ఘనస్వాగతం ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే చేవెళ్ళ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## బేగంపేటలో గుడిసె దగ్ధం



**రాయపోల్,ఫిబ్రవరి 9:**రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో ఎరుకలి నర్సింలు నివాసముంటున్న గుడిసె విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా ప్రమాదవశాత్తు సోమవారం దద్దమైంది.ఈ ఘటనలో గుడిసెలో ఉన్న గృహోపకరణాలు,నిత్యావసర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి.అలాగే సుమారు రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. గుడిసెలో భద్రపరిచిన విలువైన డాక్యుమెంట్లు కూడా అగ్నికి ఆహుతయ్యాయని తెలిపాడు.సమాచారం అందుకున్న స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు, అధికారులను కోరుతున్నారు.

# “ప్రాథమిక అభ్యాస అధ్యయనం” (FLS) మోడల్ పరీక్షలు నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీం నగర్09( సమయం న్యూస్).:** ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చదువును అంచనా వేసే అధ్యయనం “ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ”లో భాగంగా విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్షేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గోపాలపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. 3వ తరగతి విద్యార్థులతో గణితం, ఆంగ్ల పాఠాలు చదివించారు. ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ కి సంబంధించిన మోడల్ టెస్ట్ పేపర్లలోని పలు ప్రశ్నలను అడుగుతూ విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీలో భాగంగా జిల్లాలోని ఏ పాఠశాలలోనైనా విద్యార్థులకు ర్యాండడమైజేషన్ విధానంలో పరీక్షలు జరుగుతాయని, అందువల్ల ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధతో ఎఫ్.ఎల్.ఎస్ కి సిద్ధం చేయాలని అన్నారు. విద్యార్థులకు తరచూ మాక్ టెస్టులు నిర్వహించాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు ఎప్పటికప్పుడు ఈ అంశంపై సమీక్ష నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. బుధవారం బోధన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యా సంవత్సరం కొద్దికాలమే ఉన్నందున ప్రతి విద్యార్థి పై శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి వాసవి పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12. దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

● ఐఎఫ్ టియు జిల్లా నాయకులు

బి మల్లేష్ కార్మిక వర్గానికి పిలుపు




**పరిగి మున్సిపల్, (మం)ఫిబ్రవరి,09(సమయం న్యూస్)**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబరు కోడులను రద్దు చేయాలని విద్యుత్తు సవరణ చట్టం, 2025 విబిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు,ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక, ప్రజా, రైతు ,వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని కోరుతూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్ టియు జిల్లా కమిటీ చే పిలుపునిచ్చారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్ టియు) పరిగి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 సమ్మె వాల్ పోస్టర్ ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టియు జిల్లా నాయకులు బి మల్లేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికులను నిరాయుధలను చేసి పెట్టుబడుదారులు పారిశ్రామికవేత్తలు కార్పొరేటర్లకు అనుగుణంగా మార్పులు తీసుకొచ్చారని అన్నారు. విరోచితంగా పోరాడి ప్రాణత్యాగాలతో సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబరు కోడులను తీసుకువస్తుందని అన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు, జె .శివకుమార్, కె. నర్సిములు, ఏం. వెంకటేష్, జి. ఆనందం, కె. అంజిలయ్య, ఏం. వెంకటయ్య, ప్రకాష్, శేరి కృష్ణ, పరిగి మాణిక్యం పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించాలి


- ● జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్
- ● పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన అవసరం
- ● అడిషనల్ కలెక్టర్ పాండు




**సంగారెడ్డి, ఫిబ్రవరి 09 ( సమయం న్యూస్).:** ఎన్నికలలో అత్యంత కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని మైక్రో అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించాలని జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్ సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆయన హితవు పలికారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలించేందుకు నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ హాజరై మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లు పరిశీలకులుగా మాత్రమే వ్యవహరించాలని, ఓటింగ్ మరియు కౌంటింగ్ రోజుల్లో పూర్తిస్థాయి ప్రక్రియను గమనించి, గమనించిన అంశాలపై నివేదికలను లిఖితపూర్వకంగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు తమ విధులు, బాధ్యతల పరిధిలోనే పనిచేయాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరించి ఆయా మున్సిపాలిటీల పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లకు బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై మైక్రో అబ్జర్వర్లు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను సమర్థవంతంగా పరిశీలించగలుగుతారని అన్నారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతోందా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని, గమనించిన అంశాలను వెంటనే జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అన్ని అంశాలను జాగ్రత్తగా గమనిస్తూ, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్ మైక్రో అబ్జర్వర్ల విధులు, బాధ్యతలు , తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ శిక్షణ తరగతుల్లో ఎన్నికల శిక్షణల నోడల్ అధికారి రామాచారి, డీఈఓ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ నర్సింగ్, మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్, మైక్రో అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు మున్సిపల్ ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మామ వార్డు ప్రజలకు బంపర్ ఆఫర్ ఇచ్చారు

● అన్నిట్లో 50% ఆఫర్..



**తాండూరు మున్సిపల్, ఫిబ్రవరి,09(సమయం న్యూస్):** తాండూరు మున్సిపల్ ప్రచారంలో చివరి ఘట్టం తారాస్థాయికి చేరింది. ఎన్నికలలో భాగంగా తాండూర్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి సురేష్ నాయక్ నిలబడ్డాడు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సురేష్ నాయక్ మామ తాండూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ తన అల్లుడి గెలుపు కోసం బంపర్ ఆఫర్ ను ప్రకటించారు..తనకు ఉన్న సంస్థలలో వార్డులోని ప్రజలకు 50% రాయితీ కల్పిస్తూ యువకులకు ఉద్యోగాలను అందిస్తున్నట్లుగా ప్రకటించారు. తాండూర్ లో ఆయన ఉన్న వినాయక కన్వెన్షన్ హాల్లో తమ వార్డు ప్రజల పెండ్లీల ఫంక్షన్ల కోసం 50% రాయితీ ప్రకటిం చారు. అదేవిధంగా తనకున్న వినా యక హాస్పటల్ నందు కూడా ట్రీట్మెంట్లో 50% రాయితీ ప్రకటించారు. అదేవిధంగా మరికొన్ని జిల్లాలలో తనకున్న ఔట్సోర్సింగ్ సంస్థలలో వార్డులోని యువతకు ఉద్యోగ అవకాశాలను కూడా కల్పిస్తున్నట్లుగా ప్రకటించారు. దీంతో 13వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ బంపర్ ఆఫర్ తాండూర్ మున్సిపల్ ఎన్నికలలో బంపర్ ఆఫర్ ఘట్టం చోటు చేసుకుంది.

# సైబర్ నేరాలపై విద్యార్థినీ లకు పరిగి “షీ” టీమ్ పోలీసులు అవగాహన

● వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా (IPS) ఆదేశాలమేరకు



**పూడూర్ మండలం,ఫిబ్రవరి,09( సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా(IPS) మరియు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశానుసారంవికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం చెంగ్యముల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని పూడూర్ (కేజీబీవీ) పాఠశాల లో పరిగి సబ్ డివిజన్ “షీ” టీమ్ ఇంచార్జ్ నర్సిములు విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. మహిళ పై జరుగుతున్న నేరాలు. నిర్భయ చట్టం,గాజుగూాాష్ గురించి. 100డయాల్, “షీ” టీమ్ నం -181. సీసీ కేమెరాలు. బాల్య వివాహాలు. బాల కార్మిక వ్యవస్థ. కమ్యూనిటీ పోలిసింగ్. మానవ అక్రమ రవాణా. మద్యపాన నిషేధం. బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు. గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం. సైబర్ క్రైమ్స్ నంబర్:1930 పై అవగాహన. వివిధ అంశాలపై విద్యార్థిని లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూడూర్( కేజీబీవీ) పాఠశాల ప్రిన్సిపాల్ ఫాతిమా, అధ్యాపక బృందం, విద్యార్థినిలు,మరియు “షీ” టీమ్ సభ్యులు బి.సావిత్రి,శోభ ఉన్నారు.

# ముగిసిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి క్రీడలు



**ఖమ్మం, ఫిబ్రవరి 9: ( సమయం న్యూస్ ) :** స్తానిక సర్దార్ పటేల్ స్టేడియంలోఖమ్మం నియోజకవర్గస్థాయి సీఎం కప్ క్రీడలు విజయవంతంగా ముగిసాయి. షౌవిజేతులైన క్రీడాకారులకు డివైస్ఓ సునీల్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారిని శైలజలక్ష్మి, రాములు,శాప్ అథ్లెటిక్స్ కోచ్ గౌస్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ యాస రామారావ్ సీఎం కప్ జిల్లా కోఆర్డినేటర్ ఆదర్శ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు

విజేతల వివరాలుకబడ్డీ బాయ్స్‌విన్నర్ ఖమ్మం ,రన్నర్స్ రఘునాథపాలెం, కబడ్డీ గర్ల్స్ విన్నర్స్ ఖమ్మం, రన్నర్స్ రఘునాథ పాలెం, ఖో-ఖో బాయ్స్ విన్నెర్స్ ఖమ్మం, రన్నర్స్ రఘునాథపాలెం,గర్ల్స్ ఖో-ఖో విన్నర్స్ ఖమ్మం, రన్నర్స్ పాలెం, వాలీబాల్ బాయ్స్ విన్నర్స్ రఘునాథపాలెం, రమేష్ ఖమ్మం, గర్ల్స్ విన్నెర్స్ ఖమ్మం, రన్నర్ రఘునాథపాలెం, ఫుట్బాల్ బాయ్స్ విన్నెర్స్ ఖమ్మం, విన్నర్స్ రఘునాథపాలెం, ఫుట్బాల్ గర్ల్స్ విన్నర్స్ రఘునాథపాలెం, రన్నర్స్ ఖమ్మం, చెస్ బాయ్స్ విన్నర్ అక్షజ్, రన్నర్ అనీష్ సూర్య, చెస్ గల్స్ విన్నర్హిమ శ్రీనిక, రన్నర్ ఎం నిత్య, ఈ క్రీడల నిర్వహణలో రఘునాథపాలెం ఆర్గనైజింగ్ సెక్రటరీ సునీత, నాగుల్ మీరా అఫీషియల్స్ పారిజాతం, రామారావు సోమ్లు, అరుణ కుమారి, హంసాలి, లాలయ్య, రాము, కుద్దూస్, సంపత్, రోజా, విజయ కుమారి, నో హెల్ మోహన్, కృష్ణ, చంద్రకాంత్, పావని, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిఆర్ టియు ఆవిర్భావ దినోత్సవం



**పరిగి మున్సిపల్, ఫిబ్రవరి,09(సమయం న్యూస్) :** ప్రోగ్రెసివ్ రికాగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ( పిఆర్ టియు ) అంటే సమస్యల సాధన ధ్యేయంగా ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం పనిచేస్తున్న సంఘమని పిఆర్ టియు వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి అమర్నాథ్ అన్నారు. సోమవారం పరిగి నియోజకవర్గ స్థాయిలో టీచర్స్ కాలనీ లోని పిఆర్ టియు సంఘ భవనము ఆవరణలో పరిగి మండల పిఆర్టియు అధ్యక్షులు డి బుగ్గయ్య అధ్యక్షతన పిఆర్ టియు ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పిఆర్ టియు వ్యవస్థాపకులైన సామల యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పిఆర్ టియు పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్ టియు నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసిన చరిత్ర పిఆర్ టియు సంఘానికి ఉందని ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించడంలో ముందుందని తెలిపారు. అదేవిధంగా ఉద్యోగ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను పలువురిని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియు మండల గౌరవ అధ్యక్షులు ఎండి ఉస్మాన్ అలీ, ప్రధాన కార్యదర్శి వి రాకేష్ పిఆర్ టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సి రామాంజనేయులు , ఎస్ వెంకటయ్య , జి గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, మధుసూదన్, శ్రీశైలం , పరిగి దోమ కుల్కచర్ల, పూడూరు,బొంరస్ పేట మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 11న వేతనంతో కూడిన సెలవు మంజూరు.

- ● జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష
- ● దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న
- ● కార్మికులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**పెద్దపల్లి, ఫిబ్రవరి -09( సమయం న్యూస్) :** ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి వాణిజ్య, దుకాణం, వ్యాపార సంస్థలలో పని చేసే కార్మికులకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేసే ఉద్యోగులు సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని దుకాణ, వాణిజ్యసంస్థల యజమానులకు, వ్యాపార సంస్థల యజమానులు ఫిబ్రవరి 11 బుధవారం రోజున మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనం తో కూడిన సెలవు మంజూరు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ జరిగే సమయంలో షిఫ్ట్ లో ఉన్న ఉద్యోగులకు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు సిబ్బందికి కూడా తప్పనిసరిగా వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ షాప్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1988 చట్ట ప్రకారము యజమానులు తప్పనిసరిగా మూసివేసి కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకొబడతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులపై నిశిత పరిశీలన జరపాలి

- మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో కీలక సూచనలు చేసిన జనరల్ అబ్జర్వర్.




**నారాయణపేట, ఫిబ్రవరి,09(సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకురాలు సీతాలక్ష్మి మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి శిక్షణ కార్యక్రమానికి హాజరై మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు ఉదయం 9 గంటల సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా ?లేదా ? అనేది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతోందా ?లేదా ? అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా? లేవా ? అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్ మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అనేది పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని, టెండర్, ఛాలెంజ్ ఓటింగ్ లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని ఆమె హితవు పలికారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ప్రభావితం చేయకుండా నిఘా ఉంచాలని, ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవ్వరూ పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. కరదీపిక లోని అంశాలను పూర్తి స్థాయిలో ఆకళింపు చేసుకుని తదనుగుణంగా విధులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు ఆమె సూచించారు. శిక్షణ తరగతుల్లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, మున్సిపల్ ప్రత్యేక అధికారులు రాజేందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ విజయ్ కుమార్, ట్రైనర్, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి,మున్సిపల్ ఇంచార్జీ ఇంతియాజ్ ప్రచారం

**కోస్గి మున్సిపల్, ఫిబ్రవరి,09(సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేట జిల్లా కోస్గి మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మరియు కోస్గి మున్సిపల్ ఎన్నికల ఇంఛార్జి ఇంతియాజ్ పోతిరెడ్డి పల్లి,గుండ్లపల్లి,తిమ్మాయిపల్లి,నాగసన్ పల్లి,మాసయిపల్లి వార్డులలో చివరి రోజు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ బీజేపీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారుమాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..మున్సిపల్ ఎన్నికల వేళ మరోసారి కాంగ్రెస్ సర్కార్ మోసం చేయాలని చూస్తుంది.ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల హామీలకు దిక్కులేదు.మున్సిపల్ ఎన్నికల్లో కొత్త హామీలు ఇస్తున్నారు.రెండేళ్లుగా మున్సిపాలిటీల్లో చేసిందేమీ లేదు.కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే,మళ్ళీ మున్సిపాలిటీలు డెవలప్మెంట్ చేసుకుందాం. కావున కోస్గి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.



# ఎర్రగుట్ట చెక్పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన: జిల్లా ఎస్పీ. డాక్టర్ వినీత్ IPS

- వాహనాలను పకడ్బందీగా తనిఖీ నిర్వహించాలి.
- సైలెన్స్ పీరియడ్ లో ప్రచారం నిషేధం.
- ఎన్నికల నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.



**నారాయణపేట, ఫిబ్రవరి,09(సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట చెక్పోస్ట్ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్పోస్ట్ వద్ద జరుగుతున్న వాహనాల తనిఖీ విధానాన్ని స్వయంగా పరిశీలించి, పలు సూచనలు చేశారు .చెక్పోస్ట్ వద్ద వాహనాలను పకడ్బందీగా తనిఖీ చేయాలని, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం, ఇతర అనుమానాస్పద వస్తువుల తరలింపును కట్టడి చేయాలని అధికారులను ఆదే శించారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, చెక్పోస్ట్ వద్ద సిబ్బంది సంఖ్యను పెంచి తనిఖీలను మరింత కఠినంగా చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా వాహనాలను తనిఖీ చేసి, తనిఖీలు నిర్వహించే విధానంపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు.

సైలెన్స్ పీరియడ్ లో ప్రచారం నిషేధం...మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం

సైలెంట్ పీరియడ్ కొనసాగుతున్నందున, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, ప్రజలు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. సైలెంట్ పీరియడ్ లో బహిరంగ సభలు ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారం ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపులు డిజిటల్ ప్లాట్ఫారం ద్వారా కూడా ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. ఈ సమయంలో మద్యం డబ్బు ఇతర విలువైన వస్తువులను పంచరాదని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో శాంతిభద్రతలు పటిష్టంగా ఉండేలా, స్వేచ్ఛాయుతమైన మరియు నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు.ఎస్పీ తో పాటు డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్,ఎస్సై లు వెంకటేశ్వర్లు,రాజు నరేష్, చెక్పోస్ట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సమయం వృథా చేయకుండా చదువు పై దృష్టి కేంద్రీకరించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట, ఫిబ్రవరి,09(సమయం న్యూస్):** పదో తరగతి లో మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళిక ప్రకారం సమయం వృథా చేయకుండా కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.సోమవారం నుంచి పరీక్షలు ముగిసే వరకు ఒక్కో నిముషం విద్యార్థులకు ఎంతో విలువైందని ఆమె తెలిపారు. జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ/జిల్లా వెనకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో జిల్లాలోని వసతి గృహాల పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షలపై ప్రేరణ అవగాహన తరగతులను ఏర్పాటు చేశారు. ఈ ప్రేరణ తరగతులకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షల గురించి ఒత్తిడికి గురైతే ఫలితాలపై ప్రభావం పడుతుందని,ఎలాంటి ట్రేస్ పెట్టుకోవద్దన్నారు.ఈ ప్రేరణా తరగతులలో సబ్జెక్టుల వారిగా నిష్ణాతులైన ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను శ్రద్ధగా విని, కార్యచరణ ప్రణాళిక ను రూపొందించుకుని పరీక్షలకు సిద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుంచి అన్ని సహాయ సహకారాలు ఉంటాయని ఆమె భరోసా ఇచ్చారు. గతేడాది కంటే పదిలో ఈ సారి ఉత్తీర్ణత శాతం పెరగాలని, అందుకోసం విద్యార్థులు ఇప్పటి నుంచే కష్టపడి చదివితే అనుకున్న ర్యాంకు వస్తుందన్నారు. పది లో మీరు మంచి ఫలితాలు సాధిస్తే.. తల్లిదండ్రులు, గురువులు, చదివిన పాఠశాల, పుట్టిన ఊరికి మంచి పేరు తెచ్చిన వారు అవుతారని అన్నారు. ఫలితాల తర్వాత ర్యాంకు సాధించిన విద్యార్థులకు మళ్ళీ ఇక్కడే అభినందన సభ నిర్వహించుకుందామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, షెడ్యూల్ కులాల అభివృద్ధి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లాలోని వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇస్రో సైంటిస్టుగా పూర్వ కరీంనగర్ జిల్లా యువకుడు!



**కరీంనగర్ ఫిబ్రవరి09( సమయం న్యూస్).:** పూర్వ కరీంనగర్ జిల్లా ళిప్రస్తుతం జగిత్యాల జిల్లారి కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ముమ్మాడి రాజసింహ ఇస్రో సైంటిస్ట్ గా ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు రాజశేఖర్, ఉమారాణిల కుమారుడు రాజసింహ జగిత్యాలలో 10 వ తరగతి, వరంగల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. తరవాత జేఈఈ అడ్వాన్స్ ద్వారా కేరళ తిరువనంతపురంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఏరో స్పేస్ ఇంజినీరింగ్ సీటు సాధించారు. రాజసింహ బీటెక్ చివరి సంవత్సరం చదువుతుండగానే క్యాంపస్ రిక్రూట్మెంట్లో ఇస్రో సైంటిస్టుగా ఎంపికయ్యారు. దీంతో అన్ని వర్గాల నుంచి రాజసింహకు అభినందనల వెల్లువ కొనసాగుతోంది!

# కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, ఫిబ్రవరి,09(సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ జి. రవి ల సమక్షంలో సోమవారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న వికారాబాద్, తాండూర్, కొడంగల్, పరిగి మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సుధీర్,డిఇఓ రేణుకా దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట పోలీసుల తనిఖీలలో

- 16.44 లీటర్ల మద్యం స్వాధీనం కేసు నమోదు: టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణపేట, ఫిబ్రవరి,09(సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నారాయణపేట టౌన్ పరిధిలో పోలీసుల తనిఖీలలో పెరపల్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద నారాయణపేట పట్టణంలోని శాసనపల్లి రోడ్డు లో అక్రమంగా తరలిస్తున్న 16.44 లీటర్ల మద్యంను పోలీసులు స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం రవాణా, నిల్వలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రూ. 4.76 కోట్ల గంజాయి కాల్చివేత



**ఖమ్మం, ఫిబ్రవరి 9 : ( సమయం న్యూస్ ):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలోని ఆరు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో నమోదైన 47 కేసుల్లోని 953 కేజీల గంజాయిని కాల్చివేతకు ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్రెడ్డి అదేశాలు జారీ చేశారు. ఈ మేరకు స్టేషన్లలో కేసుల వారిగా గంజాయిని ఒక దగ్గరకు చేర్చి మొత్తంగా 953 కేజీల గంజాయిని ప్రభుత్వ అమోదిత ఏడబ్ల్యూఎం కన్సంటింగ్ లిమిటేడ్ కాల్చివేత పరిశ్రమలో సోమవారం కాల్చివేశారు. ఈ కంపెనీ తల్లాడ మండలం గోపాల్పేట్లో ఉంది. కాల్చివేసిన గంజాయి విలువ రూ. 4.76 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు.ఖమ్మం జిల్లాలోని ఖమ్మం 1 ఎక్సైజ్ స్టేషన్లో 9 కేసుల్లో 42 కేజీలు, ఖమ్మం -2 స్టేషన్లో5 కేసుల్లో 57 కేజీల, మధిర స్టేషన్లోని 7 కేసుల్లో 193 కేజీల, కొత్తగూడం జిల్లాలోని పాల్వంచ స్టేషన్లో 2 కేసుల్లో 114 కేజీలు, మణుగూర్ స్టేషన్లో ఒక కేసులో 21 కేజీలు, భద్రాచలం స్టేషన్లో 23 కేసుల్లో 625 కేజీల గంజాయిని కాల్చి వేసినట్లు డిప్యూటి కమిషనర్ జనార్ధన్రెడ్డి తెలిపారు.

# విశ్రాంత అధికారి జన్మదిన మేరకు మాజీ గవర్నర్ శుభాకాంక్షలు.



**ఖైరతాబాద్, ఫిబ్రవరి9(సమయం న్యూస్):** విశ్రాశీత ఐ. ఏ. ఎస్. అధికారి కె. వి. రమణచారి 75 వజన్మదినశీ సందర్బంగా మాజి గవర్నర్ బండారు దత్తాత్రేయ సోమవారం నాడు కలసి ఆ విశ్రాంత అధికారిని ఘనశీగా సన్మానిశీచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా దత్తాత్రేయ మాట్లాడుతూ రమణచారి ఆద్యాత్మికబావశీతో, సేవా భావం కలిగిన అధికారి అని, వారి కళలు మరియు సాశీస్కృతిక రంగానికి ఎంతో సేవ చేసారని దతా త్రేయ పేర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో పాటు, సంతోషం ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తె లియజేశారు.

## అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు,ఇతర ప్రభుత్వ సంస్థలకు పోలింగ్ రోజున ( ఫిబ్రవరి 11)న స్థానిక సెలవు-

● జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట, ఫిబ్రవరి,09(సమయం న్యూస్) :** నారాయణపేట మున్సిపల్ , మక్తల్, కో స్గి, మద్దూరు ,మునిసిపాలిటీల ఎన్నికలకు నోటిఫై చేసిన ప్రాంతాలలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు పోలింగ్ రోజున ఫిబ్రవరి 11న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సిక్త పట్నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు.ఎన్నికల నిర్వహణకు పోలింగ్ స్టేషన్ లు ఉన్నఅన్ని ప్రభుత్వ భవనాలు, విద్యాసంస్థల భవనాలు , పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఇతర భవనాలలో పోలింగ్ ముందు రోజున ఫిబ్రవరి 10 వ తేదీ న, పోలింగ్ రోజు అంటే ఫిబ్రవరి 11న స్థానిక సెలవు దినంగా పాటించాలని ఉత్తర్వులు జారీ చేశారు.నారా యణపేట మున్సిపల్ , మక్తల్ కోస్గి,మరియు మద్దూరు మునిసిపాలిటీల ప్రాంతాలలో ఎన్నికలకు నోటిఫై చేయబడిన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/సంస్థలకు ఆ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగాస్థానిక సెలవుగా ప్రకటించారు. నారాయణపేట జిల్లా మున్సిపల్ , ఎన్నికల కోసం నోటిఫై చేయబడిన నారాయణ పేట,మక్తల్,కోస్గి,మద్దూరు,మునిసిపాలిటీ ప్రాంతాలలో, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం,1988 ప్రకారం, పోలింగ్ రోజు అంటే పోలింగ్ రోజున ఫిబ్రవరి 11 న సెలవు దినంగా ప్రకటించారు.

## కొడంగల్ బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జి.రమేష్ బాబు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**కొడంగల్ మున్సిపల్, ఫిబ్రవరి,09(సమయం న్యూస్) :** కొడంగల్ పట్టణ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ జి.రమేష్ బాబు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం నాల్గవ వార్డులో అభ్యర్థి నందారం ప్రశాంత్,మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.కొడంగల్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో నే అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థితో కలిసి వార్డు లో ప్రచారంలో పాల్గొన్నారు.

## సైలెంట్ పీరియడ్ నిబంధనలు పాటించాలి

● కోస్గి సీఐ సైదులు


● నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం -సీఐ



**మద్దూరు,మున్సిపల్, ఫిబ్రవరి,09(సమయం న్యూస్) :** మద్దూరు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని రేణివట్ల గ్రామాన్ని కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ లు ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో శాంతి భద్రతల పరిస్థితిని, ఎన్నికల నిబంధనల అమలును సమీక్షించారు.ఈ సందర్భంగా సీఐ సైదులు మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసినందున ప్రస్తుతం సైలెంట్ పీరియడ్ అమలులో ఉందని తెలిపారు. ఈ సమయంలో ఎలాంటి ప్రచారం, సభలు, ర్యాలీలు, గోడలపై రాతలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు.అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలందరూ ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతియుతంగా,స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరగేందుకు పోలీస్ శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉందని తెలిపారు.

## మైనర్ బాలికపై అఘాయిత్యం: నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష మరియు 20 వేల రూపాయల జరిమానా.

- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS.



**వికారాబాద్, ఫిబ్రవరి,09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించిన మైనర్ బాలిక లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష మరియు 20 వేల రూపాయల జరిమానా విధిస్తూ వికారాబాద్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసు వివరాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, వెల్లడించారు.2023లో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం: 150/2023 ప్రకారం..వికారాబాద్ మండలానికి చెందిన అత్వెల్లి నరేందర్ (అలియాస్ నరేష్) అనే వ్యక్తి ఒక మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు పోక్సో (ూాజుూా) చట్టం మరియు ఇతర ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు విచారణ వికారాబాద్‌లోని మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు గౌరవ న్యాయమూర్తి శ్రీ సి.హెచ్. చంద్ర కిషోర్ సమక్షంలో జరిగింది. పోలీస్ అధికారులు సమర్పించిన శాస్త్రీయ మరియు సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి, నిందితుడిపై నేరం రుజువు కావడంతో అతనికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు 20 వేల రూపాయల జరిమానా విధించారు. అంతేకాకుండా, బాధితురాలి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పరంగా రూ. 5 లక్షల నష్టపరిహారాన్ని (ఎఱఌఎ జశీఎజూవఅఫ్ఱశీఅ) అందజేయాలని కోర్టు ఆదేశించింది.నిందితుడికి కఠిన శిక్ష పడేలా పకడ్బందీగా వ్యవహరించిన అధికారులను మరియు సిబ్బందిని ఎస్పీ స్నేహ మెహ్రా ప్రత్యేకంగా అభినందించారు. నాటి దర్యాప్తు అధికారులు టి. శ్రీను (అప్పటి వికారాబాద్ సి.ఐ), బి.వి. సత్యనారాయణ (అప్పటి వికారాబాద్ ఎస్‌డిపిఓ), అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెరాజ్ ఫిర్దోస్, ప్రస్తుత సీఐ కె. రఘు కుమార్, కోర్టు లైజనింగ్ ఎస్. నిరంజన్ గౌడ్, భరోసా సెంటర్ ప్రతినిధులు శ్వేత (ఎస్ఐ), కీర్తి ఆకుల, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ ఎల్. నరేందర్ (ఏ.ఎస్.ఐ), జి. మణిక్ ప్రభు (పీసీ)లను ఎస్పీ ప్రశంసించారు.మహిళలు మరియు చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా లేదా నేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

## ఖగోళ శాస్త్రం (ఆస్ట్రానమీ) విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందిస్తుంది

● జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.
● కేజీబీవీలకు టెలిస్కోపుల పంపిణీ.
● సైన్స్ ఉపాధ్యాయుల ఓరియంటేషన్.



**నారాయణపేట, ఫిబ్రవరి,09(సమయం న్యూస్) :** సైన్స్ బోధన పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, పరిశీలన అలవాటు పెంచేలా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ప్రత్యక్ష అనుభవంతో నేర్చుకునే విద్యే విద్యార్థుల ఆలోచనా శక్తిని పెంచుతుందని ప్రేరణాత్మకంగా తెలిపారు.ప్రత్యేకంగా ఖగోళ శాస్త్రం (ఆస్ట్రానమీ) విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు.నారాయణపేట జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (ఖ+దీఎం) పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయుల కోసం సోమవారం జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. విద్యార్థులకు ప్రాయోగకంగా సైన్స్ నేర్పే దిశగా ఒక కీలక అడుగులో భాగంగా ఐసిఐసిఐ బ్యాంకు సౌజన్యంతో జిల్లా కలెక్టర్ నిధుల ద్వారా నారాయణపేట జిల్లాలోని 11 కేజీబీవీ పాఠశాలలకు టెలిస్కోపులను జిల్లా కలెక్టర్ స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఈ టెలిస్కోపుల ద్వారా విద్యార్థులు చంద్రుడు, గ్రహాలు, నక్షత్రాలను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం పొందనున్నారనీ,ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆసక్తి, పరిశీలన నైపుణ్యాలు పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారని ఆమె తెలిపారు. అలాగే జిల్లాలోని ప్రతి కేజీబీవీ పాఠశాలలో ఆస్ట్రానమీ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్లబ్‌ల ద్వారా విద్యార్థులకు ఖగోళ శాస్త్రంపై ప్రాథమిక అవగాహనతో పాటు పరిశీలన ఆధారిత అభ్యాసం కల్పించనున్నారన్నారు.క్లబ్ కార్యకలాపాలుగా ఆకాశ పరిశీలన (ూaఎ ూఎంవతీఙ్ఱశీఅ), చంద్ర దశల అధ్యయనం, గ్రహాల గుర్తింపు, సౌరవ్యవస్థ మోడల్ తయారీ, శాస్త్రీయ ప్రయోగాలు, క్విజ్‌లు, పోస్టర్ ప్రదర్శనలు వంటి కార్యక్రమాలను నెలవారీ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నిర్వహించనున్నారని కలెక్టర్ తెలిపారు. అయితే ప్రతి కేజీబీవీలో ఒక ఇన్‌చార్జ్ సైన్స్ ఉపాధ్యాయుడిని క్లబ్ సమన్వయకర్తగా నియమించి, క్లబ్ కార్యకలాపాలను సమర్థవంతంగా అమలు చేయనున్నారు. జిల్లా స్థాయిలో ఈ మొత్తం కార్యక్రమాల పర్యవేక్షణ, మార్గనిర్దేశం మరియు సమన్వయ బాధ్యతలను జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాష్ నోడల్ అధికారిగా నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ గోవిందరాజు మాట్లాడుతూ.. ఆస్ట్రానమీ క్లబ్‌ల ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం, పరిశీలన నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని, భవిష్యత్తులో ఎస్ టి ఈఎం రంగాలపై ఆసక్తి మరింతగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఓరియంటేషన్ కార్యక్రమంతో నారాయణపేట జిల్లాలోని కేజీబీవీల్లో సైన్స్ బోధన మరింత నాణ్యంగా, అనుభవాత్మకంగా మారేందుకు బలమైన పునాది పడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ విద్యాసాగర్, డి ఎస్ ఓ భానుప్రకాష్,జీసీడీఓ సంగీత, ఎండీఎం కోఆర్డినేటర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఘనంగా సీఎం కప్ క్రీడా పోటీలు

**నర్వ మండలం, ఫిబ్రవరి,09(సమయం న్యూస్) :**తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం నర్వ మండలం పాతచేడు గ్రామంలో జరిగింది.స్థానిక సర్పంచ్ లింగమ్మ మణ్యం అధ్యక్షతన జరిగిన ఈ క్రీడా పోటీలకు జిల్లా క్రీడా యువజన సంక్షేమ అధికారి శెట్టి వెంకటేష్, నర్వ మండల ఎంఈవో రామిరెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ప్రజాసంబంధాల అధికారి కాలేరు సురేష్, పాతచేడు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్, పీఈటీ అసోసియేషన్ మండల అధ్యక్షులు వెంకటప్ప, ఫిజికల్ డైరెక్టర్లు సాయినాథ్, విష్ణువర్ధన్, బాలరాజు, అనంతసేన తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక నాయకులు చెన్నయ్య, సాగర్, లంకాల మహేష్, ఉపసర్పంచ్ వాకిటి వెంకటయ్య కూడా కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగావాలీబాల్ (విద్యార్థులు),కబడ్డీ (విద్యార్థులు, విద్యార్థినులు),ఖో-ఖో (విద్యార్థులు, విద్యార్థినులు)విభాగాల్లో క్రీడా పోటీలు నిర్వహించారు.మక్తల్ అర్బన్, మక్తల్ రూరల్, మాగనూరు, కృష్ణ, నర్వ, అమరచింత అర్బన్, అమరచింత రూరల్, ఆత్మకూరు, ఊట్కూరు మండలాల నుండి వచ్చిన జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి.సీఎం కప్ పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించినందుకు విద్యార్థులు, విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తీసుకుంటున్న ఈ కార్యక్రమం గ్రామీణ క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.మక్తల్ నియోజకవర్గ స్థాయి



సీఎం కప్ 2025--26 (రెండో సంచిక)
వేదిక: పాతచేడు, నర్వా మండలం
తేదీ: 07-02-2026
ఫలితాలు
బాలికలు ్న వాలీబాల్:
1వ స్థానం -- ఆత్మకూరు
2వ స్థానం -- ఉట్కూర్
ఖో-ఖో:
1వ స్థానం -- కృష్ణ
2వ స్థానం -- మక్తల్ అర్బన్
కబడ్డీ:
1వ స్థానం -- మక్తల్ అర్బన్
2వ స్థానం -- అమరచింత
బాలురు ్న వాలీబాల్:
1వ స్థానం -- ఉట్కూర్
2వ స్థానం -- మక్తల్ అర్బన్
ఖో-ఖో:
1వ స్థానం -- మక్తల్ అర్బన్
2వ స్థానం -- ఉట్కూర్
కబడ్డీ:
1వ స్థానం -- నర్వ
2వ స్థానం -- మక్తల్ (గ్రామీణ)

# మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

- జిల్లా కలెక్టర్



**నారాయణపేట, ఫిబ్రవరి,09(సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పెషల్ ఆఫీసర్స్, మున్సిపల్ కమిషనర్లకు దిశా నిర్దేశం చేశారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాలులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతా లక్ష్మి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని జిల్లాలోని అన్ని మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్లు, కమిషనర్లు, ఎన్నికల అధికారులకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పై సూచనలు,సలహాలు చేశారు. మంగళ వారం జిల్లాలోని ఆయా మున్సిపల్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ / రిసెప్షన్ సెంటర్లలో ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్, మైక్రో అబ్జర్వర్ల శిక్షణ పూర్తి అయిందన్నారు.డిస్ట్రిబ్యూషన్/ రిసెప్షన్ సెంటర్ల లో సెక్టార్ వారీగా బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ కు అవసరమైన సామాగ్రిని జాగ్రత్తగా చూసుకుని పంపిణీ చేయాలన్నారు. 99 శాతం ఓటర్ల స్లిప్పులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మంగళ వారం పోలింగ్ సామాగ్రిని ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలని, మధ్యాహ్నం భోజనం ముగించుకుని ఎవరికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వాళ్ళు వెళ్లిపోవాలని ఆమె సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ పర్సన్ కు అన్ని వసతి సౌకర్యాలు కల్పించాలని కమిషనర్లను ఆదేశించారు. పోలింగ్ ఆఫీసర్స్ గుర్తింపు కార్డులు, పోలింగ్ ఏజెంట్ల పాసులు, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, గర్భిణీలు వంటి ప్రత్యేక వర్గాల ఓటర్లకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు.11 వ తేదీన జరిగే పోలింగ్ శాతాన్ని ప్రతీ రెండు గంటలకు ఒకసారి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆ రోజు సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగుస్తుందని, 5 గంటల లోపు కేంద్రాల్లో ఇంకా ఎవరైనా ఓటర్లు ఉంటే టోకెన్లు ఇచ్చి పోలింగ్ నిర్వహించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోలీసు బందోబస్తు మధ్య బ్యాలెట్ బాక్సులను రిసెప్షన్ సెంటర్లకు తరలించి రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పరచాలని, ఈ ప్రక్రియ మొత్తం ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చేయాలని ఎక్కడా చిన్న పొరపాటుకు ఆస్కారం లేకుండా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 13 న కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు.కౌంటింగ్ హాలులో టేబుల్ ఏర్పాటు, కౌంటింగ్ సిబ్బంది ఏర్పాట్లు, భద్రత చర్యలు, త్రాగునీరు ,కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బ్యారికేడ్లు వంటి భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని, కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలన్నారు.అధికారులంతా బాధ్యతతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికైన కౌన్సిలర్లు, ఎక్స్ ఆఫీసీయో సభ్యులకు నోటీసులు జారీ చేసి 16 న ఉదయం 10 గంటలకు జరిగే సమావేశం గురించి తెలియ జేయాలని, స్థలం, సమయం తెలిపి, సమావేశ మందిరంలో పార్టీల వారీగా ఆల్ఫాబెటిక్ ప్రకారం కౌన్సిలర్ల కు ఎక్స్ ఆఫీసీయో సభ్యుల పేర్లు రాసి కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. అదే రోజు మధ్యాహ్నం 12:30 గంటలకు కోరం ఉంటే చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహించాలని ఒకవేళ కోరం లేకపోతే ఒక గంట సమయం ఇవ్వాలని అప్పటికీ కోరం లేకపోతే మరుసటి రోజు చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుందన్నారు. చైర్ పర్సన్ ఎన్నిక సమయంలో కౌన్సిలర్లు చేతులు ఎత్తే ప్రక్రియ ను పూర్తిగా వీడియో,ఫోటో చిత్రీకరణ చేయించాలన్నారు. చైర్ పర్సన్ ఎన్నికైన తర్వాత వైస్ చైర్మన్ ఎన్నిక ను కూడా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ అధికారులు రాజేందర్ గౌడ్, రామచందర్ నాయక్, మొగులప్ప,జాన్ సుధాకర్, సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ సెంచరీతో ముంబై ఇంటికి..

# రంజీ సెమీఫైనల్లో కర్నాటక!

భారత జట్టుకే కాదు దేశవాళీలోనూ తాను ఆపద్భాందవుడిని అని చాటుకున్నాడు కేఎల్ రాహుల్. రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్లో ఈ క్లాస్ బ్యాటర్ సెంచరీతో గర్జించాడు. ముంబై బౌలర్లను చితక్కొడుతూ శతకంతో కర్నాటకను సెమీ ఫైనల్ చేర్చాడు. 325 పరుగుల ఛేదనలో రెచ్చిపోయిన రాహుల్ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌తో 42 సార్లు ఛాంపియన్ ముంబైని ఇంటికి పంపాడు. దాంతో.. 11 ఏళ్ల తర్వాత టైటిల్ వేటకు అడుగు దూరంలో నిలిచింది కర్నాటక. రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్లో కేఎల్ రాహుల్ తన తడాఖా చూపించాడు. ముంబై నిర్దేశించిన భారీ ఛేదనలో మూడంకెల స్కోర్‌తో కర్నాటకను సెమీస్ తీసుకెళ్లాడు. ఎంసీఏ బీకేసీ మైదానంలో నాలుగో రోజు మయాంక్ అగర్వాల్(3) విఫలమవ్వగా.. రాహుల్‌నే నమ్ముకుంది కర్నాటక. శార్దూల్ ఠాకూర్, తుషార్ పాండే ఓవర్లో చెత్త బంతులను శిక్షించి లక్ష్యాన్ని కరిగించాడు. రాహుల్(130)కు కెప్టెన్ దేవ్‌దత్ పడిక్కల్(39) అండగా నిలవగా చక్కని కవర్ డ్రైవ్స్‌తో అలరించిన అతడు అర్ధ శతకం భాగస్వామ్యం నెలకొల్పాడు. అనంతరం స్మరన్ రవిచంద్రన్(83 నాటౌట్)తో కలిసి విలువైనరన్స్ జోడించిన ఈ సొగసరి బ్యాటర్ 147 బంతుల్లో శతకం పూర్తి చేసుకున్నాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అతడికిది 24వ సెంచరీ. రాహుల్ ఖతర్నాక్ శతకంతో నాలుగు వికెట్ల తేడాతో ముంబైని చిత్తు చేసింది కర్నాటక.



### ఆ ఇద్దరు నిలబడడంతో..

తొలి ఇన్నింగ్స్‌లో కర్నాటకు 53 పరుగుల ఆధిక్యం సమర్పించుకున్న ముంబై.. రెండో ఇన్నింగ్స్‌లో ఛాంపియన్‌లా ఆడింది. వికెట్ కీపర్ ఆకాశ్ ఆనంద్(70) హాఫ్ సెంచరీతో మెరవగా.. ఆఖర్లో తనుష్ కొతియాన్(48 నాటౌట్), తుషార్ దేశ్‌పాండే(47)లు కర్నాటక బౌలర్లను సమర్ధంగా ఎదుర్కొన్నారు. వీరిద్దరి పట్టుదలతో రెండో ఇన్నింగ్స్‌లో ముంబై 375 పరుగులు చేసి ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.

## ఇండియాతో ఆడాలంటే.. 3 కీలక షరతులు పెట్టిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు




ఇస్లామాబాద్: టీ20 వరల్డ్‌కప్‌లో ఇండియాతో ఫిబ్రవరి 15వ తేదీన జరగనున్న మ్యాచ్‌ను ఆడబోమని పాకిస్థాన్(ఘుఎఐఘఅ జతీఆఎవి దీశ్ఘుతీఎ) చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఆ మ్యాచ్‌ను నిర్వహించేందుకు ఐసీసీ తమ వంతు ప్రయత్నం చేస్తున్నది. ఈ నేపథ్యంలో ఇద్దరు సభ్యుల బృందం పాకిస్థాన్ వెళ్లింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చైర్మెన్ మోషిన్ నఖ్వీతో చర్చలు నిర్వహించారు. భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు మూడు కీలక షరతులు పాకిస్థాన్ పెట్టినట్లు తెలుస్తోంది. ఓ మీడియా కథనం ప్రకారం ఆ షరతులు ఇలా ఉన్నాయి. పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు వార్షిక నిధులను ఐసీసీ పెంచాలని కోరింది. ఇక ఇండియా, భారత్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లను పునరుద్దరించాలని ఐసీసీని అభ్యర్థించింది. అయితే ఇండియా, పాక్ మధ్య మ్యాచ్ జరుగుతున్న సమయంలో.. ఆటగాళ్లు ఆన్‌ఫీల్డ్ ఎథిక్స్ పాటించాలని, ప్లేయర్లు అందరూ షేక్ హ్యాండ్ ఇచ్చుకోవాలని పాక్ క్రికెట్ బోర్డు ఐసీసీని కోరినట్లు తెలుస్తోంది. టీ20 వరల్డ్‌కప్ నుంచి బంగ్లాదేశ్‌ను బహిష్కరించిన నేపథ్యంలో ఆ దేశానికి మద్దతు ఇస్తూ ఇండియాతో ఆడేందుకు పాకిస్థాన్ నిరాకరించిన విషయం తెలిసిందే.ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను కలిసిన తర్వాత తుది నిర్ణయం వెల్లడించనున్నట్లు నఖ్వీ తెలిపారు.

## ఇటలీపై స్కాట్లాండ్ ఘన విజయం.. జార్జ్ మున్సే సూపర్ ఇన్నింగ్స్



టీ20 ప్రపంచ కప్ 2026 (ం20 ఔశీతీశ్రీ‌ఎ జబజూ-2026) లో భాగంగా సోమవారం ఇటలీతో జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్ 73 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 207 పరుగులు చేసింది. 208 పరుగుల లక్ష్యఛేదనలో ఇటలీ.. 16.4 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటైంది. బెన్ మానెంటి (52), హెన్రీ మానెంటి (37), స్మట్స్ (22) మాత్రమే రాణించారు. స్కాట్లాండ్ బౌలర్లలో మైకేల్ లీస్క్ 4, మార్క్ వాట్ 2, బ్రాడ్ క్యూరీ, బ్రాడ్ వీల్, దేవిడ్సన్ ఒక్కో వికెట్ తీశారు. అంతకుముందు స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. ఓపెనర్ జార్జ్ మున్సే (84) అద్భుతమైన హాఫ్ సెంచరీ చేశాడు. మరో ఓపెనర్ మైకేల్ జోన్స్ (37) పరుగులు రాబట్టాడు. ఈ జోడీ తొలి వికెట్‌కు 126 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. తర్వాత వచ్చిన బ్రాండన్ మెక్‌మిలన్ (41 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. రిచీ బెరింగ్టన్ (15) పరుగులు చేశాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో మైకేల్ లీస్క్ (22) వరుసగా 4, 2, 4, 6, 6 బాదడంతో స్కోరు 200 దాటింది. ఇటలీ బౌలర్లలో అలీ హసన్, గ్రాంట్ స్టీవర్ట్, థామస్ డ్రాకా, స్మట్స్ తలో వికెట్ తీశారు.

## కొలంబోలో జింబాబ్వే జయభేరి..

### పోరాడి ఓడిన ఒమన్

**సికందర్ రజా ఆల్రౌండ్ షో.. పసికూనపై ఘన విజయం**

**రాణించిన సీన్ విలియమ్స్, మధెవెరె**

**ఒమన్ బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బతీసిన ముజరబానీ**

**22 పరుగుల తేడాతో గెలుపొందిన జింబాబ్వే**

**కొలంబో:** టీ20 ప్రపంచ కప్ సమరంలో అనుభవజ్ఞులైన జింబాబ్వే జట్టు తమ సత్తా చాటింది. కొలంబోలోని ఆర్.ప్రేమదాస స్టేడియం వేదికగా జరిగిన ఆసక్తికర పోరులో ఒమన్ జట్టుపై 22 పరుగుల తేడాతో విజయం సాధించి టోర్నీలో బోణీ కొట్టింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 176 పరుగుల పోరాట పటిమ కలిగిన స్కోరును సాధించగా, లక్ష్యఛేదనలో ఒమన్ జట్టు గట్టిగా పోరాడినప్పటికీ 9 వికెట్లు కోల్పోయి 154 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ సికందర్ రజా అద్భుతమైన అర్ధ సెంచరీతో పాటు బౌలింగ్‌లోనూ రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

మొదట బ్యాటింగ్ చేపట్టిన జింబాబ్వేకు ఓపెనర్లు వెస్లీ మధెవెరె, క్రెయిగ్ ఎర్విన్ శుభారంభం అందించారు. పవర్ ప్లేలో ఆచితూచి ఆడిన వీరిద్దరూ వికెట్ పడకుండా జాగ్రత్తపడ్డారు. అయితే ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సికందర్ రజా, సీన్ విలియమ్స్ ఒమన్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. వీరిద్దరూ మైదానం నలువైపులా బౌండరీలతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. రజా 38 బంతుల్లో 62 పరుగులు చేయగా, విలియమ్స్ 40 పరుగులు చేసి అవుటయ్యాడు. చివరి ఓవర్లలో ర్యాన్ బర్ల్ మెరుపులతో జింబాబ్వే స్కోరు 175 దాటింది. ఒమన్ బౌలర్లలో బిలాల్ ఖాన్ రెండు వికెట్లు తీసి పర్వాలేదనిపించినా, మిగతా బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు.

177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఒమన్ జట్టుకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబానీ తన ఎత్తు, బౌన్స్‌తో ఒమన్ ఓపెనర్లను బెంబేలెత్తించాడు. ఓపెనర్ కశ్యప్ ప్రజాపతి (35) కాసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకుంటూ స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. అతనికి కెప్టెన్ అక్విబ్ ఇలియాస్ (28) నుంచి సహకారం లభించినా, జింబాబ్వే బౌలర్లు కట్టుదిట్టమైన బంతులు వేయడంతో ఒమన్ రన్ రేట్ బాగా పడిపోయింది. మధ్య ఓవర్లలో సికందర్ రజా తన స్పిన్ మాయాజాలంతో కీలకమైన రెండు వికెట్లు తీసి మ్యాచ్‌ను జింబాబ్వే వైపు తిప్పాడు.

చివరి ఓవర్లలో నసీమ్ ఖుషి (24) భారీ షాట్లతో మ్యాచ్‌ను గెలిపించే ప్రయత్నం చేసినప్పటికీ, జింబాబ్వే డెత్ బౌలర్ల ముందు అతని ఆట సాగలేదు. నిర్ణీత సమయానికి వికెట్లు చేజార్చుకున్న ఒమన్, లక్ష్యానికి 22 పరుగుల దూరంలో నిలిచిపోయింది. జింబాబ్వే బౌలర్లలో ముజరబానీ 3 వికెట్లు, నగారావా, రజా తలో రెండు వికెట్లు తీసి ఒమన్‌ను కట్టడి చేశారు. ఈ విజయంతో జింబాబ్వే రెండు కీలక పాయింట్లు సాధించి సూపర్-8 రేసులో ముందంజ వేసింది. ఒమన్ జట్టు పోరాట పటిమ కనబరిచినప్పటికీ, కీలక సమయాల్లో ఒత్తిడికి చిత్తవడం వారి కొంపముంచింది.

# సఫారీల శుభారంభం..

## కెనడాపై ఘన విజయం

- అహ్మదాబాద్ వేదికగా దక్షణాఫ్రికా ఆల్రౌండ్ షో
- కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన మార్క్రమ్.. మిల్లర్ మెరుపులు
- కెనడా నడ్డి విరిచిన పేసర్ లుంగి ఎంగిడి
- నవనీత్ ధాలివాల్ ఒంటరి పోరాటం వృథా
- 57 పరుగుల తేడాతో ప్రొటీస్ జయకేతనం




**అహ్మదాబాద్:** టీ20 ప్రపంచ కప్ 2026 పోరులో దక్షిణాఫ్రికా జట్టు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో పసికూన కెనడాపై 57 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించి పాయింట్ల పట్టికలో ఖాతా తెరిచింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సఫారీలు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 213 పరుగుల భారీ స్కోరు సాధించగా, లక్ష్యఛేదనలో కెనడా 8 వికెట్లు కోల్పోయి 156 పరుగులకే పరిమితమైంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమిష్టిగా రాణించిన దక్షిణాఫ్రికా ఈ వరల్డ్ కప్‌లో తమ ఆధిపత్యాన్ని చాటుకుంది.

మొదట బ్యాటింగ్ చేపట్టిన దక్షిణాఫ్రికాకు ఓపెనర్లు శుభారంభం అందించగా, ఆ తర్వాత కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. కెనడా బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న మార్క్రమ్ 32 బంతుల్లోనే 59 పరుగులు చేసి జట్టు భారీ స్కోరుకు పునాది వేశాడు. ఇన్నింగ్స్ చివరలో డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. మిల్లర్ 23 బంతుల్లో అజేయంగా 39 పరుగులు చేయగా, స్టబ్స్ 19 బంతుల్లో 34 పరుగులు చేసి స్కోరు బోర్డును 200 దాటించారు. వీరిద్దరూ 5వ వికెట్‌కు అజేయంగా 75 పరుగులు జోడించడంతో ప్రొటీస్ జట్టు 213 పరుగుల భారీ లక్ష్యాన్ని కెనడా ముందుంచగలిగింది. కెనడా బౌలర్లలో అన్ష్ పటేల్ 3 వికెట్లు తీసి పర్వాలేదనిపించినా, మిగతా బౌలర్లు సఫారీ బ్యాటర్ల ధాటికి ధారాళంగా పరుగులిచ్చారు.

214 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కెనడాకు ఆరంభం నుంచే కష్టాలు ఎదురయ్యాయి. దక్షిణాఫ్రికా పేసర్ లుంగి ఎంగిడి తన పేస్, స్వింగ్‌తో కెనడా టాప్ ఆర్డర్‌ను బెంబేలెత్తించాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే వికెట్ తీసి కెనడాను దెబ్బకొట్టిన ఎంగిడి, వరుస విరామాల్లో వికెట్లు తీస్తూ ప్రత్యర్థిని కోలుకోనివ్వలేదు. తన కోటా 4 ఓవర్లలో 31 పరుగులిచ్చి కీలకమైన 4 వికెట్లు పడగొట్టి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. మరోవైపు మార్కో జాన్సెన్ కూడా 2 వికెట్లు తీసి కెనడా బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీశాడు.

అయితే, వికెట్లు పడుతున్నా కెనడా ఓపెనర్ నవనీత్ ధాలివాల్ మాత్రం ఒంటరి పోరాటం చేశాడు. దక్షిణాఫ్రికా బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ 49 బంతుల్లో 64 పరుగులు చేసి అర్ధ సెంచరీ సాధించాడు. హర్ష్ థాకర్ (33) అతనికి కొంత సహకరించినప్పటికీ, భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి ఆ పోరాటం సరిపోలేదు. చివరకు కెనడా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 156 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా తమ నెట్ రన్ రేట్‌ను మెరుగుపరుచుకోగా, అనుభవం లేని కెనడా జట్టు బౌలింగ్, బ్యాటింగ్ వైఫల్యాలతో టోర్నీలో తొలి ఓటమిని చవిచూసింది.

# ఏషియన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత జయకేతనం

### మను బాకర్‌కు రజతం..

### ఇషా సింగ్‌కు కాంస్య పతకం

**స్పోర్ట్స్ డెస్క్, ఫిబ్రవరి 9:** ప్రతిష్టాత్మక ఏషియన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత షూటర్లు తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు. ఆదివారం జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత్‌కు పతకాల పంట పండింది. స్టార్ షూటర్ మను బాకర్ రజత పతకంతో మెరవగా, తెలంగాణ తేజం ఇషా సింగ్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకుని త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించారు. ఆసియాలోని అగ్రశ్రేణి షూటర్లతో పోటీపడిన భారత ద్వయం, అద్భుతమైన ఏకాగ్రతతో లక్ష్యాన్ని ఛేదించి పోడియంపై రెండు స్థానాలను ఆక్రమించారు.

ఫైనల్ పోరు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరిన మను బాకర్, తుది పోరులోనూ అదే జోరును కొనసాగించింది. స్వర్ణ పతకం కోసం చైనా షూటర్‌తో నువ్వా-నేనా అన్నట్లు పోటీపడింది. చివరి సిరీస్ వరకు ఆధిక్యం కోసం పోరాడిన మను, స్వల్ప పాయింట్ల తేడాతో వెనుకబడి రెండో స్థానంతో సరిపెట్టుకుంది. అయినప్పటికీ, ఆమె కనబరిచిన స్థిరమైన ప్రదర్శనపై ప్రశంసల జల్లు కురుస్తోంది. కీలక సమయాల్లో ఒత్తిడిని జయిస్తూ ఆమె సాధించిన రజతం భారత్‌కు గర్వకారణంగా నిలిచింది.

మరోవైపు హైదరాబాద్‌కు చెందిన యువ షూటర్ ఇషా సింగ్ తన సత్తా చాటింది. ప్రపంచ స్థాయి షూటర్లతో పోటీపడుతూ ఏమాత్రం బెదురు లేకుండా గురి చూసి కాల్చింది. ఎలిమినేషన్ రౌండ్లలో అద్భుతమైన షాట్లతో ప్రత్యర్థులను వెనక్కి నెట్టిన ఇషా, టాప్-3లో చోటు దక్కించుకుంది. ఫైనల్లో మను బాకర్‌తో పాటు పోటీపడిన ఆమె, నిర్ణీత పాయింట్లు సాధించి కాంస్య పతకాన్ని ఖాయం చేసుకుంది. ఒకే ఈవెంట్‌లో ఇద్దరు భారత షూటర్లు పోడియంపై నిలవడం విశేషం. ఈ విజయంతో రాబోయే ప్రపంచ కప్, ఇతర అంతర్జాతీయ టోర్నీలకు తమ ఆత్మవిశ్వాసం రెట్టింపయిందని షూటర్లు పేర్కొన్నారు. వీరి విజయాలపై భారత షూటింగ్ సమాఖ్య హర్షం వ్యక్తం చేసింది.

# తగిన వరుడి కోసం చూస్తున్నా

## అమ్మ సురేఖావాణికి మళ్లీ పెళ్లి చేయాలనుకుంటున్నా

### ఇంటర్వ్యూలో సుప్రీత



టాలీవుడ్ సీనియర్ నటి సురేఖా వాణి తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లోనూ కీలక పాత్రలు పోషిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా 'బొమ్మరిల్లు' సినిమాతో ఆమెకు మంచి పేరు వచ్చింది. కొంతకాలంగా సినిమాలకు గ్యాప్ ఇచ్చిన సురేఖా వాణి ఇప్పుడు తెరపై తక్కువగా కనిపిస్తున్నప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్‌గా ఉంటున్నారు. ఇదిలా ఉండగా ఆమె కుమార్తె సుప్రీత హీరోయిన్‌గా ఇండస్ట్రీలోకి అడుగుపెడుతూ 'అమరావతికి ఆహ్వానం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్రం ఫిబ్రవరి 13న విడుదల కానుండగా ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సుప్రీత తన తల్లి గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఇంటర్వ్యూలో సుప్రీత మాట్లాడుతూ తన తల్లి సురేఖా వాణికి మళ్లీ పెళ్లి చేయాలనే ఆలోచన తనకు ఉందని వెల్లడించింది. 'రీసెంట్‌గా ఈ విషయం అమ్మతో చెప్పాను. కానీ ఆమె మాత్రం నాన్న జ్ఞాపకాలతోనే జీవించాలనుకుంటోంది. ఆ ప్లేస్‌లోకి వేరే ఎవరినీ రానివ్వకూడదని భావిస్తోంది. అదే సమాధానం నాకు చెప్పిందని సుప్రీత తెలిపింది. అయితే తాను పెళ్లి చేసుకునేలోపు అయినా అమ్మకు మంచి జీవిత భాగస్వామి దొరికితే బాగుంటుందని కోరుకుంటున్నానని చెప్పింది. సురేఖా వాణి కెరీర్ గురించి కూడా సుప్రీత మాట్లాడింది. ఒకప్పుడు తన తల్లి ఎంతో బిజీ ఆర్టిస్ట్ అని, ఇప్పుడు మాత్రం అవకాశాలు తగ్గిపోయాయని పేర్కొంది. మేకప్ వేసుకుని ఏడాదిన్నర దాటిపోయింది. సినిమాల్లో నటించాలని అమ్మకు ఇంకా ఆసక్తి ఉంది. కానీ అవకాశాలు రావడం లేదు అని ఫీల్ అవుతోంది. కనీసం ఒక మంచి పాత్ర వచ్చినా చేయాలని ఉందని చెబుతోంది అని తెలిపింది. ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇక సుప్రీత హీరోయిన్‌గా పరిచయం అవుతున్న 'అమరావతికి ఆహ్వానం' చిత్రం హారర్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కింది. ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, శివకంఠనేని కీలక పాత్రల్లో నటించారు. జీవీకే దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కేఎస్ శంకర్రావు, ఆర్ వెంకటేశ్వరరావు నిర్మించారు. గ్రామీణ నేపథ్యంలో మిస్టరీ, క్షుద్రపూజలు, మూఢనమ్మకాల అంశాలతో కథ నడుస్తున్నట్లు ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది.



# రాకున్నా మేనేజ్ చేస్తున్నా

## వారిణాసి హీరోయిన్ ప్రియాంక

రాజమౌళి–మహేష్ బాబుల క్రేజీ కాంబోలో వస్తున్న 'వారణాసి' సినిమా ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. సుమారు రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ గ్లోబ్ ట్రాటింగ్ యాక్షన్ అడ్వెంచర్‌లో ప్రియాంక చోప్రా ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. మహేష్ బాబు 'రుద్ర'గా

కనిపిస్తుండగా, విలన్ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. అయితే ఈ మూవీ గురించి ఎలాంటి చిన్న వార్త వచ్చిన కూడా నిమిషంలో వైరల్ అవుతుంది. ఇందులో భాగంగా తాజాగా అంతర్జాతీయ మీడియాతో మాట్లాడిన ప్రియాంక, ఈ సినిమాలో నటించడం తన కెరీర్‌లోనే ఒక విభిన్నమైన అనుభవమని పేర్కొన్నారు. ముఖ్యంగా.. తెలుగు భాష రాకపోవడం తనను ఇబ్బంది పెట్టినప్పటికీ, రాజమౌళి సహకారంతో దాన్ని అధిగమిస్తున్నట్లు తెలిపారు. ప్రియాంక చోప్రా మాట్లాడుతూ.. 'వారణాసి సినిమాలో నటించడం నాకు ఒక పెద్ద ఛాలెంజ్‌గా మారింది. నిజం చెప్పాలి అంటే నాకు తెలుగు అస్సలు రాదు, అర్థం కూడా కాదు. కేవలం డైలాగులను అక్షరాలా గుర్తుపెట్టుకుని పలుకుతున్నాను. సెట్‌లో ఒక్కసారిగా డైలాగ్స్ మారిస్తే నాకు చాలా కష్టమవుతుంది. అలాంటి సమయంలో రాజమౌళి సర్ నాకు అండగా నిలుస్తారు. ప్రతి మాట అర్థం, భావం వివరించి అది ఏ టోన్‌లో చెప్పాలో ఆయన వివరంగా చెబుతారు. కొన్నిసార్లు డైలాగ్ అర్థం చేసుకోవడానికి పది నిమిషాలు సమయం తీసుకుని, నా స్టైల్‌లో చెప్పే ప్రయత్నం చేస్తాను. ఇది నాకు ఒక అదనపు పెర్ఫార్మెన్స్ లేయర్ లాంటిది' అని వివరించారు. తన తోటి నటుడు పృథ్వీరాజ్‌కు కూడా తెలుగు రాదని, కానీ తనకంటే ఆయనే కొంచెం బెటర్ అని ప్రియాంక సరదాగా వ్యాఖ్యానించారు.

# మృణాల్ చుట్టూ పెళ్లి రూమర్లు



బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో డేటింగ్, పెళ్లి రూమర్లతో హాట్ టాపిక్‌గా నిలుస్తున్నారు. ఈ రూమర్స్ మధ్య బాలీవుడ్ హీరో చేసిన పని హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో సిద్ధాంత్ చతుర్వేది మృణాల్‌పై పూల వర్షం కురిపించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. మృణాల్ ఠాకూర్, సిద్ధాంత్ చతుర్వేది కలిసి నటించిన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా ఈ జంట ఒక ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవెంట్ వేదిక బయట ఫొటోగ్రాఫర్లతో మాట్లాడుతున్న మృణాల్‌పై సిద్ధాంత్ గొడుగులో నింపుకుని తెచ్చిన పూలతో అకస్మాత్తుగా పూల వర్షం కురిపించాడు. దీనికి మృణాల్ ఇచ్చిన స్మైల్ రియాక్షన్ నెటిజన్లను ఆకట్టుకుంది. అక్కడితో ఆగని సిద్ధాంత్, అదే ప్రమోషనల్ ఈవెంట్ స్టేజ్‌పైనా మరోసారి మృణాల్‌పై పూలు చల్లాడు. ఈ రెండు ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో వీరిద్దరి మధ్య ఏదైనా ప్రత్యేక బంధం ఉందా అనే చర్చలు మొదలయ్యాయి. అభిమానులు, నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తూ ఊహాగానాలు పెంచుతున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్ తమిళ స్టార్ హీరో ధనుష్‌తో డేటింగ్‌లో ఉందనే వార్తలు కూడా కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14న వీరిద్దరి పెళ్లి జరుగుతుందనే రూమర్లు వచ్చినప్పటికీ మృణాల్ టీమ్ వాటిని ఖండించింది. అవి కేవలం పుకార్లేనని స్పష్టం చేసింది.



# 11న నెట్‌ఫ్లిక్స్‌లోఅనగనగా ఒకరాజు

నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు'.. సంక్రాంతి కానుకగా.. జనవరి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయంతో పాటు కలెక్షన్స్ కూడా సాధించింది. ఈ సినిమాకు మారి దర్శకత్వం వహించగా.. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మించిన ఈ మూవీలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించింది. ఈ మూవీ ప్రముఖ ఓటీటీ ఎ÷–లాట్‌ఫామ్ నెట్‌ప్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు సిద్ధంగా ఉంది. ఫిబ్రవరి 11నుండి ఈ సినిమా అందుబాటులోకి రానున్నట్లు నెట్‌ప్లిక్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేసింది. 'రాజుగారి పెళ్లంటే ఏడు తరాలు అటు ఇటు గుర్తుండిపోవాలి' అని స్పెషల్ పోస్టర్ షేర్ చేశారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131